1 St Year Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF PEN RK

సంపుటి : 2  సంచిక : 48  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  ఆదివారం 23 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 23 February 2025 PAGES : 8 PRICE : 5/-




## గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తాం

- డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
- ఏపీ ప్రభుత్వం గంజాయి రవాణాపై దృష్టి పెట్టిందని
- కోటి 87లక్షల 25 వేల విలువ కలిగిన గంజాయిని ధ్వంసం
- డ్రగ్స్ నివారణపై కొత్తగా ఈగల్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశాం
- ఇంటర్ స్టేట్ గ్యాంగ్‌లపై నిఘా పెట్టాం

**గుంటూరు**

గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఏపీ ప్రభుత్వం గంజాయి రవాణాపై దృష్టి పెట్టిందని అన్నారు. కృష్ణా జిల్లాలోని 4 సబ్ డివిజన్లలో శనివారం గంజాయిని సీజ్ చేశారు. కోటి 87లక్షల 25 వేల విలువ కలిగిన గంజాయిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడారు. డ్రగ్స్ నివారణపై కొత్తగా ఈగల్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంటర్ స్టేట్ గ్యాంగ్‌లపై నిఘా పెట్టామని అన్నారు. ఒడిస్సా రాష్ట్రం నుంచి గంజాయి రవాణా అవుతుందని తెలిపారు. ఏపీలో గంజాయి సాగు పూర్తిగా నియంత్రణలోకి వచ్చిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా - మిగతా3లో

# మిర్చి రైతుల సమస్యలపై స్పెషల్ ఫోకస్

- మిర్చి ట్రేడర్స్ తో భేటీ...
- మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- వారికి నైతిక స్థైర్యాన్ని ఇవ్వడంలో భాగంగా వర్తకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం
- రైతులకు ట్రేడర్స్ ఇబ్బందులు కలిగించ వద్దు
- సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుంది




**విజయవాడ**

అమరావతి, ఫిబ్రవరి 22: మిర్చి రైతులు, యార్డు ట్రేడర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమావేశం నిర్వహించారు. మిర్చి రైతుల సమస్యలు, ప్రస్తుత మిర్చి ధరలపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ, సహచర మార్కెంటింగ్ శాఖ, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గురుతు రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, వ్యవసాయశాఖకు సంబంధించి అధికారులు, ట్రేడర్లు సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా మిర్చి ధర గత కొంతకాలంగా తగ్గుతూ వస్తోంది. మిర్చి ధర నిర్ణయించాలని వైఎస్సార్సీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో భేటీ అయి రాష్ట్రంలో మిర్చి రైతుల సమస్యలపై వివరించడం, దానిపై కేంద్రం వెంటనే స్పందించి రాష్ట్రంలో చిల్లి ధర పరిస్థితిపై స్పందించి.. కేంద్రం నుంచి సహాయం అందిస్తామని చెప్పడంతో ఈరోజు గుంటూరు - మిగతా3లో



## 3 రాష్ట్రాల్లో మోదీ పర్యటన

- మధ్యప్రదేశ్ బీహార్ అసోం రాష్ట్రాల్లో 23 నుంచి 25 వరకూ ఆయన పర్యటన
- మధ్యప్రదేశ్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌ను మోదీ శంకుస్థాపన
- 23వ తేదీన ఆయన మధ్యప్రదేశ్ ఛాతర్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు.
- ప్రధాని 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు గౌహతి చేరుకుంటారు

## గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళన ఉధృతం..

- సీఎం డౌన్ డౌన్ అంటూ గ్రూప్-2 అభ్యర్థులు నినాదాలు
- రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా రాస్తారోకో
- రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్



## ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత భారత్- 2047

- సాకారం చేయటంలో కార్మికులది కీలకపాత్ర
- అన్ని రంగాల్లో ఆత్మనిర్భర్ భారత్ దిశగా శర వేగంగా అడుగులు వేసేందుకు కార్మికుల భాగస్వామ్యం చాలా అవసరం
- కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ




**భువనేశ్వర్/ న్యూఢిల్లీ**

అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో శనివారం జరిగిన భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రతినిధుల (బీఎంఎస్) అనుబంధ పారిశ్రామిక విభాగానికి చెందిన పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయీస్ నేషనల్ కాన్ఫెడరేషన్ 15వ త్రైవార్షిక ప్రారంభోత్సవ సమావేశాలలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ - మిగతా3లో




## ఆ విషయంలో మాతో ఆటలొద్దు

- కేంద్రానికి కమల్‌హాసన్ వార్నింగ్
- 'తమిళులకు భాష చాలా ముఖ్యమైనది
- మాతో ఈ విషయంలో ఆటలొద్దు
- భాష కోసం ప్రాణాలు కూడా వదిలేశాం
- మా పిల్లలకు కూడా ఏ భాష కావాలో తెలుసు.

# రేపటి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయలేం

- ప్రభుత్వ లేఖకు బదులిచ్చిన ఏపీపీఎస్సీ
- ఏపీలో రేపు గ్రూప్-2 మెయిన్స్ వాయిదా వేయాలంటున్న అభ్యర్థులు
- ఏపీపీఎస్సీకి లేఖ రాసిన రాష్ట్ర ప్రభుత్వం
- రేపటి పరీక్ష యథాతథంగా నిర్వహిస్తున్నామన్న ఏపీపీఎస్సీ




**అమరావతి**

రాష్ట్రంలో రేపు (ఫిబ్రవరి 23) జరగాల్సిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను అభ్యర్థుల ఆందోళలను దృష్టిలో ఉంచుకుని వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం రాసిన లేఖకు ఏపీపీఎస్సీ బదులిచ్చింది. రేపటి పరీక్షను వాయిదా వేయలేమని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, గ్రాడ్యుయేట్లకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలు తీసుకోలేమని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. అందుకే రేపు జరగాల్సిన పరీక్షను షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా నిర్వహిస్తున్నట్టు తెలిపింది. 2023లో గ్రూప్-2 పరీక్షల కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ - మిగతా3లో

## ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా ఆర్బీబీ మాజీ గవర్నర్

- ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ2గా నియమించడానికి క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర
- తాతా ఉత్తర్వులు ప్రకారం ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ శక్తికాంత్ దాస్ ఈ పదవిలో కొనసాగనున్నారు
- భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్‌గా సేవలందించిన శక్తికాంత్ దాస్..



## ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలకు రంగం సిద్ధం

- ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి అసెంబ్లీ సమావేశం
- 25వ తేదీన లెఫ్టినెంట్ గవర్నర్ అసెంబ్లీలో ప్రసంగం
- ఇక 27వ తేదీ గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చర్చ



# ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత భారత్- 2047

-మొదటిపేజీ తరువాయి

మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కార్మికుల ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు ఈ - శ్రమ్ పోర్టల్ ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి చేపట్టిన అవగాహన కార్యక్రమాలతో ఇప్పటి వరకు 30 కోట్ల మంది కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని అన్నారు. 70 ఏళ్లుగా శ్రామిక, కార్మికుల పక్షాన నిలబడుతూ వారి కోసం పనిచేస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్ అని, బీఎంఎస్ వ్యవస్థాపకులు, ప్రచారక్ శ్రీ దత్తో పంత్ ను స్మరించుకున్నారు. భారత ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత భారత్ - 2047 కలను సాకారం చేసేలా అన్ని రంగాల్లో దేశాన్ని ఆత్మ నిర్భర్ భారత్ దిశగా శర వేగంగా అడుగులు వేసేందుకు కార్మికుల భాగస్వామ్యం అవసరమని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం నారీ శక్తిని బలోపేతం చేసేలా, ప్రసూతి చట్టాన్ని సవరించి, సెలవులను 12 వారాల నుంచి 20 వారాలకు పెంచినట్టు తెలిపారు. అలాగే కనీస వేతనాన్ని 10 వేల నుంచి 21 వేలకు పెంచి కార్మికులకు అండగా నిలిచామని, ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను 12 వేల నుంచి 18 వేలకు పెంచామని అన్నారు. ఉద్యోగుల పెన్షన్ పథకాన్ని సవరించి కనీస పెన్షన్ నెలకు వెయ్యి రూపాయలకు, గ్రాట్యుటీ మొత్తాన్ని 2018 నుంచి 10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచినట్టు శ్రీనివాస వర్మ తెలిపారు. ఈఎస్ఐ చందాదారులకు మరణ బీమా కవరేజ్ గరిష్ట పరిమితిని 3.6 లక్షల నుంచి 6 లక్షలకి పెంచి వారికి ప్రయోజనం చేకూర్చామని, అసంఘటిత రంగ కార్మికులకు ఈఎస్ఐ



ప్రయోజనాలను విస్తరింపజేశామని అన్నారు. మొన్నటి బడ్జెట్లో స్విగ్గి, జొమోటోలో పని చేసే కార్మికులు కూడా ఈ - శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించిన ఘనత తమకే దక్కిందని అన్నారు. మోదీ నిర్ణయంతో కోటి మందికి ప్రయోజనం చేకూరుతోందని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల సంక్షేమానికి మరిన్ని సంస్కరణలు తీసుకొస్తామని, మజ్దూర్ సంఘ్ ప్రతినిధులు ఈ సమావేశం ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చే తీర్మానాలను అధికారులతో స్టడీ చేసి సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు కృషి చేస్తానని, కార్మికులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా నెరవేర్చాలని కేంద్ర మంత్రి వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలిండియా బీఎంఎస్ ప్రెసిడెంట్ హరన్మయ్ పాండ్యా జీ, ఆల్ ఇండియా బీఎంఎస్ ప్రభారి పిఎస్ఈఎన్ఎస్ ఎస్.మల్లేశం జీ, ఆల్ ఇండియా బీఎంఎస్ కార్యదర్శి రామ్‌నాథ్ గణేశా జీ, పెద్ద సంఖ్యలో మజ్దూర్ సంఘ్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మిర్చి రైతుల సమస్యలపై స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

మిర్చి యార్డు ట్రేడర్లు, మిర్చి కొనుగోలు చేసే వర్తకులతో సీఎం కీలక సమావేశం నిర్వహించారు.

ఏపీ నుంచి మిర్చి ఎగుమతి అయ్యే శ్రీలంక, మలేషియా, చైనా దేశాల్లో కూడా మిర్చిని సొంతంగా పండించడంతో మిర్చి ధర తగ్గిందని భావించినప్పటికీ అక్కడ పంట సరిగ్గా రాకపోవడంతో రానున్న రోజుల్లో మిర్చి ధర భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాలన్నింటినీ ట్రేడర్స్‌కు వివరించడంతో పాటు, రైతులకు ట్రేడర్స్ ఇబ్బందులు కలిగించ వద్దని, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని సీఎం చెప్పనున్నట్లు తెలిస్తోంది. అయితే మిర్చి ధర నిర్ణయిస్తే ఆ ధరకే కొంటామని ట్రేడర్లు చెప్పే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని వైపుల నుంచి చర్యలు తీసుకుంటోంది. అటు ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చించారు. అలాగే ఈరోజు ట్రేడర్లతో కూడా సీఎం భేటీ అవడంతో మిర్చి ధరల విషయంలో ఎటువంటి హెచ్చుతగ్గులు లేకుండా చూసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని భావించవచ్చు.

ఏడాది రెండు లక్షల ఎకరాల వరకు కూడా మిర్చి పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను వేశారు రైతులు. ఆ కొరత ఉన్నప్పటికీ గత ఏడాది నుంచి గోడౌన్‌లో ఉన్న మిర్చి అంతా కూడా అమ్ముడుపోయిన పరిస్థితి. ఏరోజు మిర్చి ఆరోజు కొనుగోలు జరుగుతోందని, మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి నైతిక స్థైర్యాన్ని ఇవ్వడంలో భాగంగా వర్తకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం నిర్వహించినట్లు సమాచారం.

చర్చల తర్వాత మార్కెట్ ధర-సాగు ఖర్చుకు మధ్య తేడాను మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం చెల్లించేందుకు కేంద్రం అంగీకరించింది. ఈ స్కీంలో సేకరించే సరుకు గరిష్ఠ పరిమితిని.. 25శాతం నుంచి 75 శాతం పెంచేందుకు ఒకే చెప్పింది. మిర్చిసాగు వ్యయాన్ని ఐకార్ నిర్ణయించిన 10వేల ధర స్థానంలో.. ఏపీ సర్కార్ ఖరారు చేసిన 11వేల 600ని పరిగణనలోకి తీసుకునేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎగుమతులకు ఉన్న అడ్డంకులను తొలగించడంపై కేంద్రం ఫోకస్ చేసింది.ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు చేసిన కీలక ప్రతిపాదనలకు స్పందించింది కేంద్ర ప్రభుత్వం. వ్యవసాయ మంత్రి చౌహాన్.. మిర్చి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి.. పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీలో మిర్చి ధరలు, మిర్చి రైతుల సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్ కి విన్నవించారు. మిర్చి ధర పెంపుతో పాటు ఎగుమతుల విషయంలోనూ సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. దీంతో శుక్రవారం నాడు శివరాజ్ సింగ్ మిర్చిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.మార్కెట్ ఇంటర్వర్షన్ స్కీమ్ కింద మిర్చి రైతులను ఆదుకునే విషయంపై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.. కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్. దీంతో పాటు.. కనీస మద్ధతు ధరపై కీలక నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది.ఏపీలో మిర్చి ధరల పతనంపై మాజీ సీఎం జగన్ కూటమి ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. తమ హయాంలో ఉన్న ధరలు.. ఈ ప్రభుత్వ హయాంలో ఉన్న ధరలకు తేడా వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మిర్చి రైతులకు తగిన న్యాయం చేయడాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. గుంటూరు మిర్చియార్డులో జగన్ రైతులను పరామర్శించిన సంగతి తెలిసిందే. అంతే కాదు.. ఇటు సీఎం చంద్రబాబుకే కాదు అటు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాశారు.మిర్చి ధరల విషయమై.. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కి విన్నవించడంతో.. చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ దిశగా తక్షణ చర్యలు, పరిష్కార మార్గాలు కనుగొనాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షలో ఏపీ నుంచి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. మిర్చికి 11 వేల 600 రూపాయలకు పైగా ధర ఇవ్వాలని కోరినట్టు చెప్పారు రామ్మోహన్ నాయుడు.

ధరల పెరుగుదల పైనే కాదు.. మిర్చి ఎగుమతులపైనా చర్చించామన్నారు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు. ఎగుమతి దారులతో మాట్లాడి సరైన నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి తమకు భరోసా ఇచ్చారని అన్నారు రామ్మోహన్.ధరలు, ఎగుమతులే కాకుండా.. ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి మరికొన్ని ప్రతిపాదనలు కూడా చేశారు. మార్కెట్ ఇంటర్వర్షన్ స్కీమ్ కింద.. కేంద్ర ప్రభుత్వం 25 శాతం పంట కొనుగోలు సీలింగ్ తొలిగించి. సాధ్యమైనంత ఎక్కువ పంట కొనుగోలు చేయాలని సూచించారు. అంతే కాదు ఐసీఏఆర్ నిర్ణయించిన మిర్చి ధరలు ఏపీ రైతుల సాగు వ్యయాన్ని పరిగణలోకి తీసుకోకుండా నిర్ణయించినట్టు కనిపిస్తోంది కాబట్టి.. వాటిని సరిదిద్దాలని సూచించారు. మిర్చి కొనుగోలు వ్యయాన్ని కేంద్ర, రాష్ట్రాలు ఎలా పంచుకోవాలో తగిన ఆలోచన చేయాలని కూడా కోరారు. బాబు చేసిన ఈ ప్రతిపాదనలపై సమీక్ష చేసి.. రైతులకు మేలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.

# లగడపాటి దారిలో కేశినేని నాని, కాకపోతే చిన్న ట్విస్ట్

**విజయవాడ :** బెజవాడలో రాజకీయ నేతలు ఓడిపోతే రాజకీయాలకు దూరమైనట్టేనా? కాంగ్రెస్ మాజీ ఎంపీ లగడపాటి దారిలోనే కేశినేని నాని నడుస్తున్నారా? కేశినేని నాని కామెంట్స్ వెనుక అసలేం జరుగుతోంది? నాని చూపంతా కమలంపై పడిందా? పదవి లేకపోయినా.. ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎందుకన్నారు? ఇదే చర్చ ఏపీ రాజకీయాల్లో సాగుతోంది.విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తోంది. విజయవాడ పార్లమెంట్ సెగ్మెంట్‌లో తిరువూరు, నందిగామ, మైలవరం ప్రాంతాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నట్లు ఓ టాక్ నడుస్తోంది. తాను బరిలోకి దిగుతానని సన్నిహితుల వద్ద ఆయన చెప్పినట్టు ఓ ఫీలర్ బెడవాడ పొలిటికల్ సర్కిల్స్ లో హంగామా చేస్తోంది. ఆయన ఏ పార్టీ వైపు వెళ్తారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారు కేశినేని నాని. కొద్దిరోజుల తర్వాత ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. కొత్త పార్టీ కంటే పాత పార్టీలే బెటరని భావించారు. ఆ తర్వాత టీడీపీలోకి ఎంట్రీ ఇచ్చారు. 2014, 19 ఎన్నికల్లో టీడీపీ నుంచి ఎంపీగా గెలిచారు. తన జిల్లాకు చెయాల్సిన పనులు చేపట్టారు. కాకపోతే రెండుసార్లు ఎంపీగా గెలవడంతో తనకు తిరుగులేదని భావించారు. ఆ తర్వాత పార్టీకి వ్యతిరేకంగా గళం వినిపించారు. గత ఎన్నికల ముందు వైసీపీ తీర్థం పుచ్చుకున్న ఆయన, తన తమ్ముడు శివనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఆనాటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.లేటెస్ట్‌గా నందిగామలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎంపీ కేశినేని నాని పాల్గొన్నారు. తాను




రాజకీయాల నుంచి తప్పుకున్నానని, కాకపోతే ప్రజా సేవ మాత్రం వీడలేదన్నది ఆయన మాట. పదవిలో లేకపోయినా ప్రజలకు నిత్యం అందుబాటులోనే ఉంటానని తన మనసులోని మాట బయపెట్టారు. గడిచిన పదేళ్లు ఎవరి దగ్గర కప్పు టీ కూడా తాగకుండా పని చేశానని తన గురించి కాసింత మంచి మాటలు చెప్పుకొచ్చారు.ప్రస్తుతం కేశినేని నాని చూపు బీజేపీపై పడింది. ఎంపీగా ఉన్న పదేళ్ల కాలంలో బీజేపీ నేతలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ సంబంధాలను ఉపయోగించుకుని కాషాయం పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు నాని అనుచరుల మాట. మరోవైపు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరితో ఆయన ఇప్పటికే మంతనాలు చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయమై పార్టీ హైకమాండ్ తో ఆయన చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.కూతురు శ్వేతకు రాజకీయ భవిష్యత్తు ఇవ్వడం కోసం ఆయన బీజేపీని ఎంచుకున్నట్లు వార్తలు లేకపోలేదు. కేశినేని నాని చేరికను టీడీపీ అంగీకరిస్తుందా? అనేది ఇక్కడ ఆసక్తికరమైన విషయం. ఒకవేళ కేశినేని నాని బీజేపీ తీర్థం పుచ్చుకుంటే విజయవాడ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలున్నాయి.ఒక్కసారి విజయవాడ ఎంపీ నియోజకవర్గం విషయానికొస్తే.. విజయవాడలో కంటిన్యూగా రెండుసార్లు ఎంపీగా గెలిచినవారు ఆ తర్వాత రాజకీయాలకు దూరమైన సందర్భాలు ఉన్నాయి. గతంలో ఉపేంద్ర రెండుసార్లు (1996, 1998) కాంగ్రెస్ ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరమయ్యారు. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ కూడా అంతే. 2004, 2009 ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత ఆయన గుడ్ బై చెప్పేశారు. ఇప్పుడు మాజీ ఎంపీ కేశినేని నాని వంతైంది. ఆయన కూడా 2014, 2019 ఎన్నికల్లో ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు. ఈ క్రమంలో కేశినేని కూడా రాజకీయాలకు దూరమయ్యారు.

## గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తాం

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. ఏపీ నుంచి గంజాయి రవాణా జరుగుతుందని తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాలను పట్టుకుంటున్నామని అన్నారు. గంజాయి రవాణా చేస్తున్న వాళ్ల ఆస్తులు సీజ్ చేస్తున్నామని చెప్పారు. డ్రగ్స్, గంజాయి రవాణా చేసే వాళ్లను ఈ సందర్భంగా హెచ్చరించారు. కాలేజ్‌ల వద్ద గంజాయి విక్రయిస్తున్న వారిని అరెస్టు చేస్తున్నామని అన్నారు. గంజాయి రవాణా, విక్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. సెక్యూరిటీ అడిగిన వారికి ఇస్తున్నామని అన్నారు. గిరిజనులు గంజాయి సాగు చేపట్టవద్దని అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇతర పంటల సాగుపై కూడా వారికి ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. కాలేజ్‌ల్లో యువతకు అవగాహన కల్పిస్తున్నామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

## రేపటి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయలేం...

-మొదటిపేజీ తరువాయి

ప్రకారం... రోస్టర్ పాయింట్ల విధానంలో తప్పులున్నాయని, వాటిని సరిదిద్దాకే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని గత కొన్ని రోజులుగా అభ్యర్థులు ఆందోళనలు చేపడుతున్నారు. గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీకి లేఖ రాసింది. అయితే, ఈ దశలో పరీక్షను వాయిదా వేయలేమని ఏపీపీఎస్సీ ప్రత్యుత్తరం ఇచ్చింది.

## గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళన ఉధృతం..

**విశాఖపట్నం:** విశాఖలో గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళన ఉధృతమైంది. ఇసుకతోట నేషనల్ హైవేపై బైఠాయించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా రాస్తారోకో చేస్తున్నారు. రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. సీఎం డౌన్ డౌన్ అంటూ గ్రూప్-2 అభ్యర్థులు నినాదాలు చేస్తున్నారు. వివిధ మార్గాల ద్వారా పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. రెండు కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆందోళన విరమించాలని పోలీసులు కోరుతున్నారు.

**కళ్లు తిరిగి పడిపోయిన గ్రూప్-2 అభ్యర్థి**

గ్రూప్-2 అభ్యర్థి శ్యామ్ కళ్లు తిరిగిపడిపోయాడు. శ్యామ్‌ను పోలీసులు ఆసుపత్రికి తరలించారు. మరో అభ్యర్థి చిరంజీవి కూడా సొమ్మసిల్లి పడిపోయాడు. రోస్టర్‌లో సవరణలు చేశాకే పరీక్షకు హాజరవుతామని.. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని.. ప్రభుత్వం మా గోడు పట్టించుకోవాలని గ్రూప్-2 అభ్యర్థులు చెబుతున్నారు.

రేపు ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ఎగ్జామ్స్ సంబంధించి స్పష్టత ఇంకా రాలేదు. ఏపీపీఎస్సీ కార్యాలయానికి గ్రూప్ 2 మెయిన్స్ అభ్యర్థులు ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు. మూడు రోజులుగా ధర్నాలోనే ఉన్నామని గ్రూప్ 2 మెయిన్స్ అభ్యర్థి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేస్తామని.. వాయిదా పడుతుందంటూ లోకేష్ చంద్రబాబు చెప్పారు. ఆ నమ్మకంతోనే ఎక్కడ వాళ్లం అక్కడే ఆగిపోయాం. రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. రోస్టర్ విధానాన్ని సరిచేసి ఎగ్జామ్ పెట్టాలి. రాష్ట్ర విధానాన్ని సరిచేసి ఎగ్జామ్ పెట్టకపోతే మళ్లీ జ్యూడిషల్ చుట్టూ తిరగాల్సి ఉంటుంది. ఇంకో రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది. ఇప్పటికే గ్రూప్-2 ప్రిపరేషన్ కోసం ఇల్లు వదిలి కోచింగ్ సెంటర్ చుట్టూ తిరుగుతున్నాం. ఇటువంటి ఆందోళనకర పరిస్థితుల్లో పరీక్షలు ప్రశాంతంగా రాయలేమని నాయక్ అన్నారు

## 4 లక్షల ఎకరాల రిజిస్ట్రేషన్లు రద్దు

**విజయవాడ :** రాష్ట్రంలో ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తామని.. రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోదియా తేల్చి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 13 లక్షల ఎకరాల్లో.. 4 లక్షల ఎకరాలను అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించినట్లు ఆర్పీ సిసోడియా స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెంట జిల్లా కలెక్టర్ శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అక్రమంగా చేసిన భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తామని వెల్లడించారు.ఏపీలో దాదాపు 13 లక్షల ఎకరాలకు గానూ 4 లక్షల ఎకరాల భూములను అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు రెవెన్యూశాఖ గుర్తించినట్లు చెప్పారు. ఈ లక్షల ఎకరాల భూముల్లో 25 వేల ఎకరాల వరకు రిజిస్ట్రేషన్ చేసినట్లు వెల్లడించారు. ఆ భూముల్లో 8 వేల ఎకరాల వరకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తేలినట్లు స్పష్టం చేశారు. ఇక నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన 4 లక్షల ఎకరాల భూములతోపాటు ఈ 8 వేల ఎకరాల భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకున్నట్లు ఆర్పీ సిసోడియా తేల్చి చెప్పారు.గతేడాది అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల కాలిపోవడంతో మొత్తం ఆఫీస్ దెబ్బతింది. ఈ క్రమంలోనే మదనపల్లె సబ్‌కలెక్టర్ ఆఫీస్‌ను పునరుద్ధరించగా.. ఆ కార్యాలయాన్ని ఆర్పీ సిసోడియా బుధవారం ప్రారంభించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన.. ఈ విషయాలు వెల్లడించారు. ఇక ఆఫీస్ దహనం అయిన 2400 దస్త్రాలను తిరిగి రికవరీ చేసినట్లు వెల్లడించారు. కలెక్టర్, తహసీల్దార్ల కార్యాలయాల్లో ఉన్న రికార్డుల లింకు దొరకడంతో ఈ దస్త్రాలను రికవరీ చేయడం సాధ్యమైనట్లు తెలిపారు.ఈ క్రమంలోనే ఆ దస్త్రాల రికవరీలో భాగంగానే ఫ్రీహోల్డ్ భూముల అక్రమాలు బయటికి వచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు.. ఈ మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీస్ దస్త్రాల దహనం కేసులో ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే కొందరిని అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నామని.. వేరే బయటి వ్యక్తులతో సంబంధాలు ఉండడంతో దర్యాప్తు పూర్తి అయ్యేందుకు కొంత సమయం పడుతోందని వివరించారు. తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ల పోస్టులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనని అంగీకరించిన ఆర్పీ సిసోడియా.. ఉద్యోగ ప్రమోషన్ల విషయంలో తలెత్తిన న్యాయపరమైన వివాదాలతో ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారు. కొత్త రిక్రూట్‌మెంట్లు కూడా త్వరలోనే చేపడతామని స్పష్టం చేశారు.

## తిరుపతి మేయర్ పై అవిశ్వాసం

**తిరుపతి :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మార్పులు జరుగుతున్నాయి. తిరుపతిలో సైతం మార్పులు చోటు చేసుకుంటున్నాయి. త్వరలో మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమవుతున్నట్లు కార్పొరేటర్లు చర్చించుకుంటున్నారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో 3 లక్షలపైగా ఓటర్లు ఉన్నారు. ఇక్కడ 50 డివిజన్లు ఉన్నాయి. 2020లో కొవిడ్ ప్రారంభ సమయంలో కార్పొరేషన్ ఎన్నికలు జరగ్గా అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ ధన, ఆర్థిక, అంగ బలంతో 50 డివిజన్లలో 25శాతం మాత్రమే ఎన్నికలు జరిగేలా చేసింది. అప్పట్లో కనీసం నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన వారి డాక్యుమెంట్లు సైతం లాకెళ్లిన ఘటనలు చూశాం. ఆ సన్నివేశాలను పోలీసులు చూస్తు ఉన్నారు తప్ప ఏమి చేయలేని పరిస్థితి. నామినేషన్లు దాఖలు చేసిన వారివి సైతం పత్రాలు చింపేసి అధికారులను అడ్డం పెట్టుకుని మరీ ఏకగ్రీవాలు చేశారు. ఆ సమయంలో కొవిడ్ కారణంగా లాక్ డౌన్ రావడంతో ఆ ఎన్నికలు వాయిదా పడ్డాయి. కొవిడ్ పరిస్థితుల తరువాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ కార్పొరేటర్లు 50గాను 48 సొంత చేసుకున్నారు. 1 మాత్రమే టీడీపీ కైవసం చేసుకోగ.. 1 డివిజన్ కార్పొరేటర్ కోర్టును ఆశ్రయించగా ఎన్నికలు లేకుండా పోయింది.50 మంది కార్పొరేటర్లు మేయర్‌గా బీసీ (యాదవ) వర్గానికి చెందిన డాక్టర్ శిరీష ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కాపు సామాజిక వర్గానికి చెందిన ముద్ర నారాయణను నిలబెట్టారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం రెండో డిప్యూటీ మేయర్ కోసం జీవో విడుదల చేయగా రెండో డిప్యూటీ మేయర్‌గా అప్పటి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు భూమన అభినయ్ రెడ్డిని ఎన్నుకున్నారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో వైసీపీ తరపున కార్పొరేటర్లు నోరు సైతం మెదపకుండా వారికి కావాల్సింది చేసుకుంటూ కౌన్సిల్ సమావేశం మీడియా సైతం అనుమతి లేకుండా పాలన సాగించారు. 2024లో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తరపున తిరుపతిలో జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు 60వేల పైగా మెజారిటీతో గెలుపొందారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 4 కార్పొరేటర్లు ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఎన్నికల తరువాత కొంత మంది కార్పొరేటర్లు సైతం వైసీపీ వీడి కూటమి వైపు మొగ్గు చూపినా తీసుకోవడానికి ఆసక్తి చూపలేదు. అప్పటి వరకు బాగానే ఉన్నా మేయర్ తన పదవితో ఎమ్మెల్యే సహా ఎవర్నీ మాట్లాడనీయకుండా చేశారు. కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే కార్పొరేటర్లను టార్గెట్ చేసినట్టు చెప్పుకుంటున్నారు. ఎన్నికల్లో ఓటమి కారణంగా రెండో డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి రాజీనామా చేశారు. డిప్యూటీ మేయర్ పోస్టు ఖాళీ కావడంతో ఇటీవల డిప్యూటీ మేయర్ పోస్టుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 23.02.25 ఆదివారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మర్రిపూడి ఎంఆర్ఓనా మజాకా...!

**అధికార పార్టీ నేతల పనులకే మంగళం**
**చేయి తడిపారా పని అయిపోయినట్లే**
**తండ్రి ఆస్తిని కొడుక్కు మ్యూటేషన్ చేసేందుకు 6 నెలలుగా తిప్పుకుంటున్న వైనం**
**ఏపి మార్కటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య సమక్షంలో ఆవేదన వ్యక్తం చేసిన టీడీపీ నేత**
**అయినా తీరు మార్చుకోని తహశీల్దార్**





(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఫిబ్రవరి 22)

ఆ తహశీల్దార్‌కు ఇంకా వైసీపీ మత్తు వీడలేదు...గతంలో పని చేసిన ప్రతి చోట ఆయన తీరు ఇంతే...ఆ నాడు అధికార పార్టీ ఏం చెబితే అది చేశారు. కానీ నేడు అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఆయన చెప్పిందే చట్టం...చేసిందే న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇది ఏదో తాము ఆయన పై అక్కసుతో రాస్తున్న కథనం కాదు. ఏకంగా అధికార పార్టీకి చెందిన మాజీ ఎంపిపి దాసరి వెంకటేశ్వర్లు తనకు తహశీల్దార్ జ్వాలా నరసింహారావు చేసిన అన్యాయం పై ఏపి మార్కటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ముందు ఓ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన పరిస్థితి... వాస్తవాలను ఒక సారి పరిశీలిస్తే తహశీల్దార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన తన రాజ్యాంగాన్ని ఈ మండలంలో ప్రత్యేకంగా రాసుకున్నట్లుంది. ఓ మధ్యవర్తిని కార్యాలయంలోనే ఏర్పాటు చేసుకుని అతని ద్వారా అవినీతి సొమ్ము జేబులో వేసుకుంటున్నట్లు మండల ప్రజలు, అధికార పార్టీ నేతలు కొందరు బాహాటంగానే చెబుతున్నారు. తనను ఎవరూ ఏమీ చేయలేరన్న ధీమాతో ఆయన ప్రవర్తిస్తున్నారని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. మాజీ ఎంపిపి, మండలంలో కీలకమైన నాయకుడు దాసరి వెంకటేశ్వర్లు తండ్రి పేరున ఉన్న ఆస్తిని తన పేరున మార్చాలని ఆరు నెలలకు పైగా తహశీల్దార్ చుట్టూ తిరుగుతున్నాడు. తహశీల్దార్ కార్యాలయం వారు అడిగిన అన్ని కాగితాలు సమర్పించినా నేటికీ అతని ఫైలు ముందుకు కదలలేదు. ఈ విషయాన్ని ఆ నాయకుడు బహిరంగ సమావేశంలో చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే మర్రిపూడి మండలంలో తహశీల్దార్ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికార పార్టీ ముఖ్య నేతలు, మంత్రి, ఛైర్మన్ వచ్చినపుడు మాత్రం వారికి సలామ్‌లు కొడుతూ తన పబ్బం గడుపుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. మంత్రి, ఏపి మార్కటైం బోర్డు ఛైర్మన్ కు సెల్యూట్ చేస్తే తాను ఏమైనా చేసుకోవచ్చు అనే ధీమాలో ఉన్నట్లున్నారు తహశీల్దార్. అధికార పార్టీ నేతల పనులు చేసేందుకు మాత్రం ఈయన చొరవ చూపకపోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే డబ్బులు అందించిన వారి పని మాత్రం అన్ని పనులు మానుకుని మరీ చేస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. ఈయన కార్యాలయంలో నే టెక్నికల్ గా అన్ని తెలిసిన ఓ వ్యక్తిని మధ్యవర్తిగా ఏర్పాటు చేసుకుని అతని ద్వారా అవనీతి సొమ్ము పోగేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. డబ్బు మధ్యవర్తి చేతికి అందిందా ఇక పని అయిపోయినట్లే...డబ్బు ఇవ్వలేదా అతడు అధికార పార్టీ నాయకుడైనా సరే పని మాత్రం ముందుకు సాగని పరిస్థితి. గత ప్రభుత్వంలో కొనకనమిట్ల మండలంలో పని చేసిన సమయంలోనూ ఈ తహశీల్దార్ పై పలు ఆరోపణలున్నాయి. ఆ నాడు అధికార పార్టీ ఏం చెబితే అది చేసిన వ్యక్తి నేటి అధికార పార్టీని మాత్రం లెక్క చేయని పరిస్థితి. దాదాపుగా జిల్లాలో చాలా మంది తహశీల్దార్లు ఇదే రీతిలో ఉన్నారు...ఇప్పటికైనా మంత్రి, ఛైర్మన్, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ప్రజల అవసరాలను తీర్చే అధికారులను నియమించి ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. అంతే కాకుండా రెవెన్యూ సదస్సుల నిర్వహణ సమయంలోనూ బిర్యానీ ప్యాకెట్లు, బిస్కెట్లు, చాక్లెట్లు కు ఇచ్చిన ప్రాధాన్యత ఆయన ప్రజా సమస్యల పై ఇవ్వలేదన్నది అక్షర సత్యం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఇలాంటి తహశీల్దార్ లపై దృష్టి సారించి ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.


# ముట్టుకుల ఫీల్డ్ అసిస్టెంట్ చేతివాటం

**ఎస్సీల డబ్బులు నొక్కేసి భార్య అకౌంట్‌కు నిధులు మళ్లింపు**
**చర్యలు తీసుకోకుంటే ముందు ముందు ఇంకెన్ని చేస్తాడో?**
**ప్రజా వేదికలో డ్వామా పిడికి ఫిర్యాదు చేసిన ముటుకుల గ్రామస్తులు**



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 22)

పుల్లలచెరువు మండలం ముట్టుకుల గ్రామపంచాయతీకి చెందిన నూతన ఫీల్డ్ అసిస్టెంట్ తన చేతివాటం ప్రదర్శించాడు. పేదవారికి ఉపాధి పనులు కల్పిస్తాడు అనే ఉద్దేశంతో ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమిస్తే తను మాత్రం తన తెలివితేటలు ఉపయోగించి లబ్ధిదారులకు రావల్సిన డబ్బులను తనకు, తన భార్యకి (జాబ్ కార్డు నెంబర్ 30186) మళ్ళించాడు. ముటుకుల ఫీల్డ్ అసిస్టెంట్ తన జిత్తుల మారి తెలివితేటలతో ఉపాధి హామీలు అమాయకుల పని దినాలను కాజేస్తూ ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో అవినీతికి పాల్పడితే తాట తీస్తాం అని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారం రేపింది. కానీ ఆ వ్యాఖ్యలకు భిన్నంగా పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామ పంచాయితీలో ముగ్గురు వ్యక్తులకు హౌసింగ్ సాంక్షన్ కాగా వారి బిల్లులను వారికి తెలియకుండానే తన పేరు మీద తన భార్య పేరు మీద మార్చుకున్న ఘనుడు మటుకుల ఫీల్డ్ అసిస్టెంట్. బీర్నేనిపల్లి గ్రామం ఎస్సీ కులానికి చెందిన మల్లవరపు బాబురావు 10 హౌసింగ్ పని దినాలు , ముటుకుల గ్రామానికి చెందిన యరదేశి నాగయ్య 29 హౌసింగ్ పని దినాలు, తెల్లగట్ల గ్రామానికి చెందిన కందుల జకర్ణ 25 హౌసింగ్ పని దినాలు మొత్తం 64 పని దినాలను గాను రూ.17,408లు ఫీల్డ్ అసిస్టెంట్ వారి ఖాతాలకు మళ్లించుకున్నాడని బాధితులు వాపోయారు. వారికీ గత ప్రభుత్వంలో వచ్చిన ప్రధానమంత్రి యోజన పథకం కింద హౌసింగ్ బిల్లులు గద్దె సోమ శంకర్, గద్దె వరలక్ష్మి పేర్లు మీద జాబ్ కార్డు నెంబర్ 30186 కు అధికారుల సాయంతో మార్చుకున్న వైనం వెలుగు చూసింది. ఆ గ్రామ పంచాయితీ ప్రజలకు ఉపాధి చూపించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్ పేదలకు వచ్చిన హౌసింగ్ బిల్లులు మార్చుకోవటం ఎంతవరకు న్యాయం అని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమస్య పై ఒంగోలు పీడీ ఆఫిస్ స్పందన కార్యక్రమంలో పీడీ జోసఫ్ కుమార్ కి అర్జీ అందజేసినట్లు వారు తెలియజేశారు. పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన సామజిక తనిఖీ సమావేశంలో పిడీ కి ముటుకుల గ్రామస్తులు ఆయన దృష్టికి (తరువాయి 4లో...)



Period and Work on which Employment Given

| S.No | Name of Applicant | Month & Date from which employment requested | No of Days | Work Name | MSR No. | Total Amount of Work Done | Payment Due |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Gadde Soma Shankar | 31/07/2024 | 5 | Constru of State Scheme House for Individuals Mutukula Yarradesi Nagaiah (0208002013/IF/19187011313839) | 21262 | 1360 | 0 |
| 2 | Gadde Varalakshmi | 31/07/2024 | 5 | Constru of State Scheme House for Individuals Mutukula Yarradesi Nagaiah (0208002013/IF/19187011313839) | 21262 | 1360 | 0 |
| 3 | Gadde Soma Shankar | 19/08/2024 | 7 | Constru of State Scheme House for Individuals Mutukula Yarradesi Nagaiah (0208002013/IF/19187011313839) | 21488 | 1904 | 0 |
| 4 | Gadde Varalakshmi | 19/08/2024 | 7 | Constru of State Scheme House for Individuals Mutukula Yarradesi Nagaiah (0208002013/IF/19187011313839) | 21488 | 1904 | 0 |
| 5 | Gadde Soma Shankar | 28/08/2024 | 5 | Constru of State Scheme House for Individuals Mutukula Yarradesi Nagaiah (0208002013/IF/19187011313839) | 21548 | 1360 | 0 |
| 6 | Gadde Soma Shankar | 12/09/2024 | 5 | Constru of State Scheme House for Individuals Mutukula Mallavarapu Babu Rao (0208002013/IF/19187011313834) | 21760 | 1360 | 0 |
| 7 | Gadde Varalakshmi | 12/09/2024 | 5 | Constru of State Scheme House for Individuals Mutukula Mallavarapu Babu Rao (0208002013/IF/19187011313834) | 21760 | 1360 | 0 |
| 8 | Gadde Soma Shankar | 10/10/2024 | 3 | Constr of State [illegible] Individuals [illegible] (0208002[illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | Sub Total FY 2425 | | 42 | | | | |

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

**వేసవిలో ఇబ్బందులు లేకుండా**
**ప్రజలకు మంచినీరు అందించాలి**
**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 22)

కొండపి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శనివారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ గ్రామీణ నీటి సరఫరా అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న వేసవిలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీరు అందించాలన్నారు. అందుకు తగిన ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ఎంత నీరు అవసరం ఉంది, నీటి సరఫరాకు ఏమైనా సమస్యలున్నాయా అని సంబంధిత విషయాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.


# భూ అక్రమాల పై ఉక్కుపాదం మోపాలి

**రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 22)

భూ అక్రమాలపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా తేల్చి చెప్పారు. చట్టానికి ఎవరూ అతీతం కాదని స్పష్టం చేసారు. శనివారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసులతో కలిసి రెవెన్యూ అధికారులతో ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రీ సర్వే, ఆర్ఓఆర్ కేసులు, రెవెన్యూ సదస్సులు, గ్రీవెన్సు కార్యక్రమాలలో వచ్చిన రెవెన్యూ సంబంధిత అర్జీలను పరిష్కరిస్తున్న తీరు పై ఆరా తీసారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయా విషయాలను జాయింట్ కలెక్టరుకు వివరించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఎన్నికలు, ప్రకృతి విపత్తుల సమయాలలో రెవిన్యూ సిబ్బంది చిత్తశుద్ధి, అంకిత భావం, సమర్ధవంతంగా పనిచేస్తారనే గుర్తింపు ఉందన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో కూడా అదేవిధంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేసారు. రెవెన్యూ శాఖ ప్రతిష్ట కోల్పోయేలా ఎవరైనా ప్రవర్తిస్తే సహించబోనన్నారు. ముఖ్యంగా గ్రీవెన్సు కార్యక్రమాలలో వస్తున్న అర్జీలలో 60 శాతం వరకూ రెవెన్యూ సంబంధిత సమస్యలనే ప్రజలు ప్రస్తావిస్తున్నారన్నారు. పరిష్కరించదగిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. తమ స్థాయిలో పరిష్కరించలేని సమస్యలైతే అదే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని దిశానిర్దేశం చేసారు. సహేతుకంగా పరిష్కరించడం ద్వారా అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలపై తహశీల్దారులకు స్పష్టమైన అవగాహన వుండాలన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. కేవలం విఆర్ఓ నివేదిక పైనే అధారపడకుండా రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిత్యం ఫీల్డ్ లో ఉండేలా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. తహశీల్దారులు కూడా ఎల్లప్పుడూ మండల కేంద్రంలోనే ఉండాలని ఆయన స్పష్టం చేసారు. సర్వే శాఖలో తగినంత సిబ్బంది ఉన్నందున విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనన్నారు. ప్రస్తుతం జిల్లాలో అందుబాటులో ఉన్న 120 డ్రోన్ ల ద్వారా రీసర్వే, జాయింట్ ఎల్‌పిఎంల పరిష్కారాన్ని వేగవంతం చేయాలన్నారు. ప్రైవేటు భూ యజమానులను 22(ఎ) జాబితాలో చేర్చడం ద్వారా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఇలాంటి భూముల కేసులను జిల్లా స్థాయి కమిటీలో చర్చించాలని చెప్పారు. ప్రభుత్వ భూములు మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆయన స్పష్టం చేసారు. గ్రామ స్థాయిలోని విఆర్ఓలు ఈ విషయంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కోర్టు కేసులు, లోక్ అదాలత్ కేసులను పర్యవేక్షిస్తూ సత్వరమే పరిష్కారమయ్యేలా అవసరమైన పిటీషన్లు సమర్పించాలని చెప్పారు. దీని పై కలెక్టర్ స్పందిస్తూ గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను మార్చి మొదటి వారం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. తమరి ఆదేశాలు, సూచనల మేరకు రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని, ఏమైనా సందేహాలు వుంటే తమ దృష్టికి తీసుకు వస్తామని సిసోడియాకు తెలిపారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్‌డిఓలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి పుష్పలత, జిల్లా రిజిస్ట్రార్ ఏ బాలంజనేయులు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాష, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, అసిస్టెంట్ ఫారెస్ట్ కన్జర్వేటర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నగర శివారులోని ఎన్ అగ్రహారం గ్రామంలో గతంలో పేదలకు కేటాయించిన ఇళ్ళ స్థలాల లే అవుట్‌ని సిసోడియా పరిశీలించారు. దీనికి సంబంధించిన వివరాలను జాయింట్ కలెక్టర్ ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా వారి వెంట హౌసింగ్ పి డి శ్రీనివాస ప్రసాద్, ఆర్‌డిఓ లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, తహసిల్దార్ వాసు, ఇతర అధికారులు ఉన్నారు.



**భూ అక్రమాల పై**
**రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి**
**ఆర్‌పి సిసోడియా ఆరా**

ఒంగోలు, పరిసర ప్రాంతాలలో నకిలీ డాక్యుమెంట్లు, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలతో రెండేళ్ళ క్రితం వెలుగుచూసిన భూ అక్రమాలపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ సిసోడియా ఆరా తీసారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో (తరువాయి 4లో...)





# భూ అక్రమాల పై ఉక్కుపాదం మోపాలి

ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ అక్రమాలపై ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పడినందున ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, వాటి దర్యాప్తు పురోగతి, చార్జి షీటు దాఖలు, తదితర అంశాలపై ఆయన అరా తీసారు. ఈ కేసులకు సంబంధించిన స్థలాలు, వ్యవసాయ భూములపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, ఇతర పత్రాలను పరిశీలించి వాటికి సంబంధించిన వాస్తవ యజమానులను, డాక్యుమెంట్లను గుర్తించాలన్నారు. స్థలాలకు ఫేక్ డాక్యుమెంట్స్ ఎవరు సృష్టించారో ఆధారాలను సేకరించాలని ఆదేశించారు. ఇందుకోసం రెవిన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయతి రాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సిసోడియా చెప్పారు. సిట్ పరిధిలోకి రాని కేసులను తొలగించాలని, మిగతా కేసులలో విచారణ వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేసారు. దీనిపై కలెక్టరు మాట్లాడుతూ 15 రోజులలోగా సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ పుష్పలత, జిల్లా రిజిస్ట్రార్ ఏ.బాలంజనేయులు, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, పలువురు సీఐలు, ఎంఆర్వోలు వాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముట్టుకుల ఫీల్డ్ అసిస్టెంట్ చేతివాటం

తీసుకెళ్లి ఫీల్డ్ అసిస్టెంట్‌ని సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఉపాధి పనులు మొదలు కాకుండానే ఇంతటి అవినీతికి పాల్పడితే పనులు మొదలు పెట్టాకా ఇంకెంత అవినీతికి పాల్పడతారో అని ఆ గ్రామ పంచాయితీ ప్రజల్లో కలవరం మొదలైంది. తనను నమ్మి పనిని అప్పజెప్పితే ఇలా బిల్లులు మార్చుకొని అవినీతికి పాల్పడుతాడని మేము అనుకోలేదని వారు వాపోయారు. ఇటు వంటి వారిని సస్పెండ్ చేసి విధుల నుండి తప్పించాలని వారు డిమాండ్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే 'అన్నా'కు రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ సెక్రటరీ సన్మానం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 22)



వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ సెక్రటరీగా నియమితులైన సానికొమ్ము శ్రీనివాసరెడ్డి శనివారం మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబుని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర అధినాయకత్వానికి పంచాయతీ రాజ్ వింగ్ సెక్రటరీ పదవి నియామకానికి సిఫారసు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్నా రాంబాబు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీను, గొలమారి చెన్నారెడ్డి, ముల్లా జాకీర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పరిశుభ్ర బాపట్లగా మన ఊరిని తీర్చిదిద్దుకుందాం

### కమిషనర్ జి రఘునాథరెడ్డి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 22)

పరిశుభ్ర బాపట్లగా మన ఊరిని తీర్చిదిద్దుకుందామని కమిషనర్ జి రఘునాథరెడ్డి అన్నారు. బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ నందు సచివాలయ పారిశుద్ధ్య విభాగ కార్యదర్శులతో మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు గృహ యజమానుల పారిశుద్ధ్య కార్మికులకు అందించే తడి చెత్త, పొడి చెత్త హానికర వ్యర్థాలను వేరు చేసి అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. ఇప్పటికే చెత్తను వేరు చేసి ఇవ్వడానికి పురపాలక సంఘం ద్వారా గృహాలకు మూడు రకాల డబ్బాలను అందించడం జరిగిందని ఆయన అన్నారు. హెూం కంపోస్టింగ్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించి తద్వారా కలిగే లాభాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. పట్టణం పారిశుద్ధ్యం మెరుగుదల విషయంలో ప్రజలు పురపాలక సంఘానికి సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎక్కడ కూడా చెత్తను రోడ్లపై వేయకూడదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రజలు ప్లాస్టిక్ ను స్వచ్ఛందంగా నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్లాస్టిక్ నిషేధం విషయమై సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం విషయంలో ఎవరికి కూడా మినహాయింపు లేదన్నారు. ఇప్పటికీ కూడా ప్లాస్టిక్ అమ్మకాలు జరిపే దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణ యజమానులను హెచ్చరించారు. పట్టణంలో మెస్‌లు,హెూటల్స్,రెస్టారెంట్ ల యజమానులు ప్లాస్టిక్ కవర్లను అధికంగా వినియోగిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.ప్లాస్టిక్ అధికంగా ఉపయోగిం చడం ద్వారా భవిష్యత్తులో మనమే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని ఆయన ప్రజలకు తెలియజేశారు. పారిశుధ్యం మెరుగుదలకు పురపాలక సంఘం అహర్నిశలు శ్రమిస్తుందని ఆయన అన్నారు.దాని విషయమై పట్టణ ప్రజలు కూడా సహకరించి పరిశుభ్ర బాపట్లగా మన ఊరిని తీర్చిదిద్దుకుందామని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్ కరుణాగ, డి శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.





# చిలకలూరిపేటకు రైల్వేలైన్ అత్యవసరం

### రైల్వేలైన్ ఏర్పాటు పై శాసనమండలిలో ప్రస్తావిస్తా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

(షణ్ముఖ వెలుగు, చిలకలూరిపేట, ఫిబ్రవరి 22)

చిలకలూరిపేటలో రైల్వేలైన్ అత్యవసరమని, ఈ దిశగా రానున్న శాసనమండలి సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రైల్వే లైన్ సాధన సమితి కమిటీకి హామీ ఇచ్చారు. ఈరోజు రైల్వే లైన్ సాధన సమితి ఆధ్వర్యంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు మర్రి రాజశేఖర్‌ని మరి నివాసంలో కలసి చిలకలూరిపేట రైల్వే లైన్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ స్పందిస్తూ ఈ ప్రాంతానికి రైల్వేలైను ఏర్పాటు చేయాలని గతం నుంచి ఎన్నో ప్రయత్నాలు కొనసాగాయని, దశాబ్దాల కిందటే నాటి చిలకలూరిపేట శాసనసభ్యులు స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య ఆనాటి గుంటూరు పార్లమెంటు సభ్యులు ఆచార్య ఎన్జీ రంగా దృష్టికి రైల్వే లైన్ ఆవశ్యకతను గురించి తీసుకువెళ్లారని గుర్తు చేశారు.రైల్వేలైన్ వల్ల చిలకలూరిపేటతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. చిలకలూరిపేటలోని స్పిన్నింగ్ మిల్లులు, పొగాకు పరిశ్రమ, బాపట్ల జిల్లా పర్చూరు, మార్టూరు గ్రానైట్ పరిశ్రమల నుంచి ఎగుమతులు, దిగుమతులు అయ్యే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. స్థానికంగా ఉన్న స్పిన్నింగ్, ఆయిల్ మిల్లులు తమ సరుకులను దూర ప్రాంతాలకు రవాణా చేయడానికి ఏటా సుమారు రూ.100 కోట్లు పైబడి వెచ్చిస్తున్నారని, స్థానికంగా ఉన్న పలు పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు ఇతరా రాష్ట్రాలకు చెందిన వారే. వారి ప్రయాణ సౌకర్యానికి రైల్వేలైను ఎంతో అవసరమని తెలిపారు.దీంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా కొండవీడు వంటి చారిత్రక ప్రదేశాలకు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు చేరుకోవడానికి ప్రయాణం సౌకర్యంగా ఉంటుందని వెల్లడించారు.ఈ సందర్భంగా రైల్వేలైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుబాని మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల నాయకులు, పారిశ్రామికవేత్తలు సైతం సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. ఈ అంశంపై ముందడుగు పడాలంటే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైల్వేలైన్ సాధన కోసం కార్యాచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై ప్రజలు కలిసి రావాలని, స్వచ్ఛందంగా మద్దతు తెలిపి రైల్వేలైన్ సాధన కోసం జరిగే ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు , మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల , ఎమ్మార్పీఎస్ నాయకులు అడపా మోహన్‌మాదిగ , ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు షేక్ బాజి, జనక్రాంతి పార్టీ నాయకులు గౌస్, తదితరులు పాల్గొన్నారు.



## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి నిర్వహించాలి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 22)

మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి సూర్యుడు, అతి పిన్న వయస్సులోనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదురించిన మహావీరుడు,తన ధైర్యసాహసాలతో బ్రిటిష్ వారిని ధిక్కరించి, గడగడలాడించి, ముప్పు తిప్పలుపెట్టి, మూడు చెరువుల నీళ్లు తాగించిన రణధీరుడు, తన యుద్ధ యంత్రాలతో బ్రిటీషు వారి గుండెల్లో సింహ స్వప్నంగా మారిన రాయలసీమ పౌరుషం,తెలుగు జాతి త్యాగం శ్రీ శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. తన ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటిష్ సేనలను ఊచకోత కోసిన ధీశాలి, ధైర్యశాలి శ్రీ శ్రీ శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. తన భార్యను చంపిన బ్రిటీషు ముష్కరుల తలలు తెగనరికిన భరతవీర,మగధీర శ్రీ శ్రీ శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. కేవలం 41 సంవత్సరాల వయస్సు లోనే ఉరితాడును ముద్దాడిన రాయలసీమ పులిబిడ్డ, మనం గర్వంగా చెప్పుకోదగ్గ మన రెడ్డిజాతి ముద్దుబిడ్డ శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వ వర్ధంతిని ఫిబ్రవరి నెల 22వ తేదీన అన్ని ప్రాంతాలలో ఘనంగా జరిపి,వారికి శ్రద్ధాంజలి ఘటించాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో సింగారెడ్డి పోల్ రెడ్డి. భాస్కర్ రెడ్డి ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి , వెంకటరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ఏర్పాట్లను పరిశీలించిన జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 22)

పట్టణంలో మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణ దేవరాయ నాటక కళాపరిషత్, కాపు సంఘం జిల్లా అధ్యక్షులు, జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొదిలి ఆర్టీసీ గ్రౌండ్స్‌లో 25, 26 తేదీలలో రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ టోర్నమెంట్, జబర్దస్త్, డీ ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. దీనికి సంబంధించి ప్రాంగణంలో ఏర్పాట్లు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లను ఆర్టీసి డిఎం శనివారం పరిశీలించారు.

## సూళ్లూరుపేట ఎంపీపీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

### ఎంపీపీ అల్లూరు అనిల్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, ఫిబ్రవరి 22)


మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో ఏదైనా గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉంటే దానిని మొదటి ప్రాధాన్యతగా చెప్పాలని కచ్చితంగా రాబోయే వేసవిలో ఈ గ్రామంలో కూడా తాగునీటి సమస్య రాకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎంపీపీ ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు పాల్గొని తమ గ్రామాల్లో పలు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఉపాధి హామీ పథకాల అధికారులు గ్రామాలలో ఎటువంటి సమస్య రాకుండా ప్రజలకు తాగునీటి విషయంలో కానీ ఉపాధి హామీ కూలీల విషయంలో సమస్యలు రాకుండా చూడాలని ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి తెలియజేశారు. మండలాన్ని అభివృద్ధి చేసుకొని దిశగా సర్పంచులు ఎంపీటీసీలు కృషి చేయాలని ఆయన కోరారు. ఏ గ్రామంలో సమస్య ఉన్న దానిని తీసుకువస్తే అధికారులు సమక్షంలో వాటికి పరిష్కారం చూపుతామని అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖ అధికారులు సంబంధించి సమస్యలను ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామని ఇన్‌ఛార్జి ఎంపీడీవో మురళీకృష్ణ తెలియజేశారు.

## వంగల్ల చిన్నా పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 22)
నెల్లూరు నగరం 7వ డివిజన్ కాలనీ సెంటర్‌లో వైసిపి నాయకులు వంగల్ల ఆనంద్ ( సన్ని ) తండ్రి చిన్నా పార్థివదేహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్‌రెడ్డి భగవంతున్ని ప్రార్థించారు. ఆ కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భగవంతుడిని ప్రార్థించారు.

## సానికొమ్ము శ్రీనివాసరెడ్డిని కలిసిన వైసీపీ నేతలు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఫిబ్రవరి 22)
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సెక్రెటరీగా నియమితులైన సానికొమ్ము శ్రీనివాసరెడ్డిని మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జిల్లా సేవా దల్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, మాజీ జెడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## మండలంలో చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్






(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 22)
మండలంలోని పుచ్చకాయలపల్లి, ఎస్ కొత్తపల్లి, గొబ్బూరు గ్రామాలలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం చెత్త వేరువేతపై ప్రత్యేక కార్యక్రమం ఈవోపిఆర్ డికేజిఎస్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ డ్రైవ్ ప్రతి శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. గ్రామాల ప్రజలందరూ కూడా చెత్త నుండి రోడ్ల పక్కన కాలువలో వేయకుండా ఇంటి వద్దనే తడి,పొడి చెత్తగా వేరు చేసుకుని పంచాయతీ నుండి వచ్చే క్లాప్ మిత్రులకు ఇవ్వాలని తెలపడం జరిగిందని, దీని ద్వారా మన వీధి శుభ్రంగా ఉంటుందని, మన గ్రామలు కూడా శుభ్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ,మండలంలోని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చుకోవాలని మండలంలోని ప్రజలందరూ సహకరించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, క్రాపు మిత్రులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
గ్రామాల అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తాం

## గాయపడిన గురుకుల విద్యార్థికి రూ.2 లక్షలు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు

### హామీ ఇచ్చిన మరుసటిరోజే సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేత ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వైద్యం చేయించినందుకు మంత్రి డోలాకి విద్యార్థి తల్లిదండ్రుల కృతజ్ఞతలు


CHIEF MINISTER'S OFFICE
ANDHRA PRADESH
LOC No.27173 ; Dated: 21-02-2025

To
The Director,
(Kims) Krishna Institute Of
Medical Sciences Ltd
4-120/A, North Bypass Road,K
Nh-5, Mukthinuthalapadu,
Ongole, Prakasam, PRAKASAM.

Sir,

Sub:- CMRF - Sanction of LOC under CMRF to (Kims) Krishna Institute Of Medical Sciences Ltd towards treatment of the individual-Reg.

Ref:- Letter from Sri Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, Hon'ble Minister, along with its enclosures.

I am to request you to extend necessary treatment to Sri/Smt Machepalli Madhu Mohan, Kuchipudi(R), Marripudi, Prakasam from Chief Minister's Relief Fund for which Government assured an amount upto Rs. 2,00,000 (Two Lakh Rupees Only)

Necessary action shall be taken for providing treatment to the individual and submit the original bills after completion of the treatment to this office within ninety(90) days after discharge of the patient along with this original letter for reimbursement. After receipt of the original bills, the same will be scrutinized and amount will be released.

Note :- This letter of credit is valid for 30 days from the date of issue.

No Image Available
XXXXXXXX2295

Yours faithfully,
Assistant Secretary, CMRF
ASSISTANT SECRETARY
Chief Minister Relief Fund
Government of Andhra Pradesh
A.P. Secretariat, Velagapudi
Amaravati.

Copy to :
Sri Machepalli Madhu Mohan, Mobile: 9603169096.
Sri Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, Hon'ble Minister.

[P.T.O]

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 22)
గాయపడిన గురుకుల విద్యార్థికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రూ.2 లక్షలు సీఎం.ఆర్.ఎఫ్ నిధులు మంజూరు చేయించారు. రెండు రోజుల క్రితం వేడిపాలు మీద పడి టంగుటూరు జ్యోతిబాపులే గురుకుల 5 తరగతి విద్యార్థి మధుమోహన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రిలో విద్యార్థిని పరామర్శించిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి సీఎం.ఆర్.ఎఫ్ నిధులతో వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన మరుసటి రోజే ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి మంత్రి రూ.2 లక్షల సీఎం ఆర్.ఎఫ్.ఎల్.ఓసి మంజూరు చేయించారు. ఈ ఎల్. ఓ.సి ని విద్యార్థి తల్లిదండ్రులు శనివారం నాడు ఆసుపత్రి యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వైద్యం చేయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విద్యార్థి తల్లిదండ్రుల కృతజ్ఞతలు తెలిపారు.

# మండలంలో దొంగ స్వామీజీల కల కలం

### దోషాలకు పూజలు చేస్తామంటూ రూ.65 వేలు మోసం
### అనుమానం రావడంతో పోలీసులకు గ్రామస్తుల ఫిర్యాదు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 22)
మండలంలో దొంగ స్వామీజీలు మోసాలు బయటపడ్డాయి. పుల్లల చెరువు మండలం సిద్దెనపాలెం గ్రామంలో దొంగస్వామీజీలు పూజలు చేస్తామని స్థానికుల్ని నమ్మించారు. భారీగా డబ్బు వసూలు చేశారు. దైవశక్తులు ఉన్న దేవుడి ప్రతిమలంటూ బాగా నమ్మించారు.. భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేశారు. కొన్ని ఇళ్లకు వెళ్లి గ్రహ శాంతులు చేయాలని, దోషాలు ఉన్నాయని భయపెట్టడటంతో,సిద్దెనపాలెం గ్రామ ప్రజలు 65వేల వరకు ఈ స్వామీజీలకు ఇచ్చారు.వారి ప్రవర్తనపై అనుమానం రావడంతో మోసపోయామని తెలుసుకొని గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై సంపత్ కుమార్ దొంగ స్వామీజీలను సీసీ కెమెరాల సాయంతో గుంటూరు సమీపంలో దొంగ స్వామీజీలను అదుపులోకి తీసుకోని బాధితులకు భారీ నగదు అప్పజెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పుల్లల చెరువు ఎస్సై తెలిపారు.దొంగ స్వామీజీలను పట్టుకొని తమ నగదు అప్పగించినందుకు ఎస్సై సంపత్ కుమార్‌కి ధన్యవాదములు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ పూజల పేరుతో వచ్చేవారిని నమ్మొద్దని.. ఇలాంటి గ్యాంగుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సంపత్ కుమార్ అన్నారు.తనను స్వామిజీగా చెప్పుకొని గ్రామాల్లో తిరిగి, జాతకాలు చెప్పడం, శాంతి పూజల పేరుతో మాయమాటలు చెప్పి గ్రామస్తుల నుంచి డబ్బులు కాజేస్తారని ఆయన అన్నారు.స్వామీజీ వేషదారుల మాయ మాట్లను నమ్మి మోసపోవద్దని అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.ఎవరైనా అనుమానంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.





## అధికారుల తీరు పై అసహనం వ్యక్తం చేసిన ఎంపీపీ వాకా వెంకటరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఫిబ్రవరి 22)
మండలంలోని గ్రామాల ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన అవసరం ఉందని, అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అధికారులకు సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాల్లో జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అధ్యక్షత వాకా వెంకటరెడ్డి అధ్యక్షత వహించి అధ్యక్ష ఉపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సమావేశానికి బాధ్యతలు కలిగిన మండలాధికారులు బాధ్యతారాహిత్యంగా సమావేశాలకు గైర్హాజరు కావడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపి పరిష్కరించే దిశగా పని చేయాల్సిన అధికారులు కుంటి సాకులతో సమావేశాలకు ఎగనామం పెట్టడం సమయపాలన పాటించకపోవడం మంచిది కాదన్నారు. పొదిలి టంగుటూరు ఆర్ అండ్ బి రహదారిలో మర్రిపూడి చెరువు కట్ట కింద కనీసం గ్రావెల్ అయినా తోలి గుంటలు పోర్చాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు చెప్పారు. మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు పండించిన కందులకు గిట్టుబాటు ధర 7550 కల్పించేందుకు కందులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మండలంలోని అగ్రహారం ఎస్సీ కాలనీకి మండల పరిషత్ నిధుల నుండి పది లక్షల రూపాయలు ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరాకు ఇచ్చామని ఎంపీపీ వెంకట్‌రెడ్డి తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచులను ఈఓఆర్డి తిరుపతి కోరారు. సమావేశంలో ఎంపీడీవో ఎన్ జగదీష్, పరిపాలన అధికారి కాసిం పీరా, డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు మాధవి, అలికేపల్లి శ్రావణి సర్పంచ్‌లు కదిరి భాస్కర్, మేళం శివన్నారాయణ, పిఎస్‌యన్ శ్రీనివాసులు, వైద్యాధికారులు విద్యాసాగర్, రుషిత, బ్రహ్మయ్య, కృష్ణ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కేపీని సత్కరించిన రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సెక్రటరీ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 22)
మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డిని శనివారం మార్కాపురంలోని ఆయన నివాసంలో రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సెక్రటరీగా నియమితులైన సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీను, గొలమారి చెన్నారెడ్డి, ముల్లా జాకీర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 28, మార్చి 4, 14, 18, 28వ తేదీలలో జాబ్ మేళాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 22)
ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ప్రకాశం జిల్లా సీడాప్ ఆంధ్రప్రదేశ్ వారి ద్వారా జాబ్ మేళా,శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ వారి ద్వారా ఫిబ్రవరి 28వ తేదీన, మార్చి నెలలోని 4, 14, 18, 28వ తేదీలలో రాష్ట్రములోని అన్ని జిల్లాలలో, అన్ని ప్రదేశాలలో జాబ్ మేళాలు నిర్వహించుటకు షెడ్యూల్ (జాబ్ కాలెండర్) విడుదల చేయదమైందన్నారు. జిల్లాలోని మైనారిటీ వర్గములకు చెందిన యువత ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగావకాశములను పొందగలరని తెలిపారు. అన్ని మైనారిటీ వర్గములకు చెందిన అనగా, ముస్లిం, క్రైస్తవ, సిఖ్, బౌద్ధ, జైన మొదలైన యువత తగిన అర్హతను బట్టి సీడాప్.ఏపీ.జీవోవి.ఇన్ అను వెబ్ సైటు నందు యూత్ రిజిస్ట్రేషన్ కాలమ్ నందు క్లిక్ చేసి, కోర్సు వివరాలు క్లిక్ చేయగా, వివిధ రంగాలకు చెందిన శిక్షణా కార్యక్రమాల వివరాలు ఉంటాయన్నారు. ఆయా ప్రదేశాలలో జరిగే శిక్షణ కార్యక్రమములకు తప్పనిసరిగా హాజరై ఈ సదవకాశమును సద్వినియోగము చేసుకోవాలని కోరుతున్నట్లు కె.ధనలక్ష్మి, కార్యనిర్వాహక సంచాలకులు, మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా వారు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమములకు సంబంధించిన ఇతర వివరములకు : సీడాప్.ఏపీ.జీవోవి.ఇన్ అను వెబ్‌సైటును సంప్రదించవచ్చును. జాబ్ మేళాల గురించి సమాచారానికి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, ఒంగోలు, ప్రకాశం జిల్లా వారిని గాని లేదా జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏ. పి. స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, సంతపేట, ఒంగోలు వారిని స్వయంగా గానీ లేదా 9849901157, 9951160149 లేదా 08592-230169 నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

## నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 22)
మార్కాపురంలోని కమల హైస్కూల్లో సైన్స్ డే వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంభం సిఎల్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుండాల ముక్తేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరించేలా, తయారు చేసేలా ఆలోచనలు ఉండాలన్నారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ సివి రామన్ సైన్స్ డే ను విజయవంతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ పి పుల్లయ్య, జన విజ్ఞాన వేదిక పట్టణ కార్యదర్శి ఓబినబోయిన రామాంజనేయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

### - ప్రజా సంఘాలు డిమాండ్ - కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 22)
రైతు సంఘం, సిఐటియు,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రైతు పండించిన పొగాకు, మిర్చి, వరి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళనలో భాగంగా శనివారం నాడు కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జీవీబీ కుమార్ ఎస్ఎ గౌస్,ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాదాల రమణయ్య ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జస్టిస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పక్కనపెట్టి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. పెట్టుబడులు అధికమై, గిట్టుబాటు ధర రాక, అప్పుల పాలై ఆత్మహత్యలు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కందుకూరు నియోజకవర్గంలో ప్రధానంగా, వరి, పొగాకు, మిర్చి, శనగ పంటలు వేసారని, అధిక పెట్టుబడులతో, ఎంతో శ్రమకోర్చి రైతులు పండించినప్పటికీ గిట్టుబాటు ధర లేదని రైతులు ఆవేదన పడుతున్నారని పేర్కొన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మన ప్రాంత రైతాంగం దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పొగాకు పంటకు క్వింటాల్ కు సగటు ధర 35 వేల రూపాయలు ఇవ్వాలని, మిర్చి క్వింటాల్ కు 25వేలు ఇవ్వాలని, వరి ధాన్యానికి క్వింటాల్ కు 4500 ఇవ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ తిరుమణి. శ్రీ పూజకు వినతి పత్రం అందజేశారు. అన్ని మండల కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని దళారులను నియంత్రించాలని తెలిపారు. అలా అయితే రైతులకు కొంత వెసులుబాటు ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు గుడ్లూరు ఉలవపాడు మండల కార్యదర్శులు కొట్టే వెంకయ్య, ఎస్. డి గౌస్ బాషా, రైతు సంఘం గుడ్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు, దామా కృష్ణయ్య, వర్ధినేని సిద్దయ్య, సిఐటియు కందుకూరు నియోజకవర్గ నాయకులు, దాసరి రామమూర్తి, డి ఎం రాయుడు, చిమటా శ్రీనివాసులు, ఉప్పు వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు ఎస్.కె మల్లిక, ఎం పద్మావతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పొట్లూరు రవి, మెడబలిమి ప్రసాద్, కెవిపిఎస్ జిల్లా నాయకులు గుండ్ల తోటి.మాధవ మూర్తి, నేలటూరి తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.







# "తవనం" స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు పదును పెడదాం

## - వ్యవసాయ కార్మిక సంఘం - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు పిలుపు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 22)**

ప్రజా పోరాటాల యోధుడు, ప్రకాశం జిల్లా వ్యవసాయ కార్మికోద్యమ నిర్మాత తవనం చెంచయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు పదును పెడదామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక ఎల్బీజీ భవన్ లో తవనం చెంచయ్య 11వ వర్ధంతి సందర్భంగా " కేంద్ర బడ్జెట్ - గ్రామీణ పేదలపై ప్రభావం" అనే అంశం మీద జరిగిన సెమినార్ లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ఉపన్యసించారు. తన 92 ఏళ్ల జీవితంలో 70 ఏళ్లకు పైగా ప్రజా ఉద్యమాలకు అంకితమై, భూమి, కూలి, సామాజిక సమస్యలపై పోరాటాలకు నాయకత్వం వహించిన తవనం చెంచయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని ఆయన అన్నారు. ఆనాడు సమాజంలో కొనసాగుతున్న అంటరానితనం, అవమానాలు గ్రామీణ పేదలపై పెత్తందారుల దౌర్జన్యాలపై కమ్యూనిస్టు ఉద్యమం నడిపిన పోరాటాలు చెంచయ్యను ఆకర్షించాయని తెలిపారు. యువతను సమీకరించి సాగు భూములు సాధన కోసం, బావుల్లో చెరువుల్లో నీళ్లపై దళితులకు హక్కుల కోసం, కనీస వేతన చట్టం కోసం చెంచయ్య నడిపిన పోరాటాలతో ప్రాసంగలపాడు పోరాటాల పురిటి గడ్డగా మారిందని అన్నారు. 1955 ప్రాంతంలో ఉద్యమ అవసరాల రీత్యా ఒంగోలుకు వచ్చిన ఆయన తన ఇంటిని ఉద్యమ కేంద్రంగా నడిపారని తెలిపారు. అలాంటి త్యాగమూర్తుల కృషితో సాధించుకున్న హక్కులను చట్టాలను నేటి పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు వరాలు కురిపించి, కష్టజీవుల మీద భారాలు మోపిందని అన్నారు. బడ్జెట్లో పేదలకు ఇస్తున్న సబ్సిడీలతో దేశం అధోగతి పాలవుతుందని కుహనా మేధావులు చివరకు గౌరవ న్యాయమూర్తులు కూడా మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు సంపన్నులకు ఇచ్చే వరాలన్నీ రాయితీలుగాను, సామాన్యులకు ఇచ్చేవి మాత్రమే ఉచితాలుగాను వారు మాట్లాడటం అభ్యంతరకరమని అన్నారు. పైగా సామాన్యులకు ఉచితాలిస్తే స్వామరిపోతులుగా మారుతున్నారని మాటను గౌరవ కోర్టులు వెనక్కి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు సామాన్యులకు ఆ పార్టీ సబ్సిడీలు కూడా ఇవ్వకపోతే కొనుగోలుశక్తి పూర్తిగా పడిపోయి దేశం మరింత ఆర్థిక సంక్షోభంలోకి పోతుందని అన్నారు. 50 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో గ్రామీణ అభివృద్ధికి గత సంవత్సరం 2.60 లక్షల కోట్లు కేటాయించి 1.90 లక్షల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. ఆహార భద్రతకు 2.70 లక్షల కోట్లు కేటాయించి 2.04 లక్షల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. ఎరువుల సబ్సిడీ, ధరలను నియంత్రణకు నిధులు తగ్గించారని అన్నారు. వ్యవసాయ రంగానికి ఐదు లక్షల కోట్లు కేటాయిస్తేనే కనీస మద్దతుల చట్టం కానీ, వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడటానికి కానీ, రైతాంగ ఆత్మహత్యలు ఆగటానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. కార్పొరేట్లపై 30 శాతం నుండి 22 శాతానికి పన్నులు కుదించి వారికి వరాల కురిపించారని అన్నారు. కార్పొరేట్ పన్ను రెండు శాతం, సంపద పై పన్ను నాలుగు శాతం పెంచితే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోతుందని అన్నారు. ప్రజలు పోరాటాల్లోకి రావడం ద్వారా ప్రజానుకూల బడ్జెట్ ను సాధించుకోగలమని, తవనం స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలు విస్తృతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జాలా అంజయ్య మాట్లాడుతూ 35 సంవత్సరాలకు పైగా తవనం తో కలిసి ఉద్యమాల్లో పాల్గొన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పోరాటయోధుడుగా, శాసనసభ్యుడుగా ఆయన నిర్వహించినపాత్ర చిరస్మరణీయమైనదని అన్నారు. ఉద్యమాల్లో అనేక ఆటుపోట్లు ఎదురైనా, అజ్ఞాతంగా జీవించాల్సిన పరిస్థితులను, నిర్బంధాలను సైతం లెక్క చేయక కడవరకు కష్టజీవుల రాజ్యం కోసం పోరాడిన యోధుడు చెంచయ్యని అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ప్రజా ఉద్యమాలకు పెద్దదిక్కుగా తవనం నడిపిన పోరాటాలు తమకు స్ఫూర్తినిచ్చాయని అన్నారు. పాలకుల విధానాల వల్ల ఏ పంటకు గిట్టుబాటు లేని పరిస్థితి దాపురించిన అన్నారు. వ్యవసాయం దివాలా తీస్తే కూలీలు అధోగతి పాలు అవుతారని అన్నారు. కనీసం మద్దతు ధరల చట్టం చేయాలని కోరారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో 2.50 లక్షల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.కె. మాబు మాట్లాడుతూ 64 లక్షల కోట్ల ఖరీదైన వ్యవసాయ రంగ ఉత్పత్తులపై కార్పొరేట్లకు పెత్తనం కల్పించేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. రైతులు చేస్తున్న వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి గ్రామీణ పేదల నోట్లో మట్టిగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు నిలుపుదల చేయాలని పోట్లాడుతుంటే రద్దు చేస్తాను అని ప్రధాని చెప్పి, దొడ్డి దారిన వాటిని అమలు చేసే ప్రయత్నం చేస్తున్నరని అన్నారు. సమైక్య ఉద్యమాలతో ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తుల మీద 2 శాతం పన్ను, సంపద మీద నాలుగు శాతం పన్ను వేయటం ద్వారా దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్య, ఆకలి చావులు, ఆత్మహత్యలు, వ్యవసాయ రంగ సంక్షోభం లాంటి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సెమినార్ కు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సభకు ముందుగా తవనం చెంచయ్య చిత్ర పటానికి అంగలకుర్తి బ్రహ్మయ్య, పట్టపు ప్రకా శం పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు కేజీ మస్తాన్, వూసా వెంకటేశ్వర్లు, మోంద్రు ఆంజనేయులు, ఉబ్బా వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి ఆంజనేయులు, బడుగు వెంకటేశ్వర్లు, గుమ్మా బాల నాగయ్య, వై.వీరనారాయణ, కంకణాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఎంఈఓలతో ఎమ్మెల్యే సోమిరెడ్డి సమీక్ష
## మోడల్ ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటుపై సమీక్ష



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 22)**

వైసీపీ పాలనలో నాడు - నేడు పేరుతో విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5. తరగతులను తీసుకెళ్లి హైస్కూళ్లలో కలిపి గందరగోళానికి తెరలేపారు. ఇప్పుడు విద్యావంతుడైన నారా లోకేష్ బాబు నాయకత్వంలో విద్యారంగంలో విశేష మార్పులు తెస్తున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 1, 2 తరగతులకు ఫౌండేషన్ స్కూల్స్, ఇద్దరు టీచర్లతో 1 నుంచి ఐదు తరగతులతో బేసిక్ ప్రైమరీ స్కూళ్లు, 1 నుంచి ఐదు తరగతులకు ఐదుగురు టీచర్లతో మోడల్ ప్రైమరీ స్కూళ్లు రాబోతున్నాయి. మోడల్ ప్రైమరీ స్కూళ్లలో ఐదుగురు టీచర్లతో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయి

స్కూళ్లు చిన్నారులకు కొంచెం దూరమైతే రవాణా ఖర్చుల కోసం ప్రభుత్వం రూ.600 చొప్పున అందించేందుకు సిద్ధమైందన్నారు. పేద పిల్లలకు నాణ్యతతో కూడిన విద్యాబోధనే లక్ష్యంగా ప్రభుత్వం మార్పులు చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు సహకరించాలని కోరుతున్నామన్నారు.

# అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సీఎం సహాయనిధి

## - లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు - పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 22)**

వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న అభాగ్యుల జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతున్నాయని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారని, ఆర్థిక స్తోమత లేని అనేక మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 13 మంది బాధితులకు రూ.8,99,564లను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ అనారోగ్యానికి సంబంధించి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదెళ్ల వెంకట రమణయ్య, మచ్చు శ్రీను, ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు.









# ఆత్మకూరులో సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

## డాక్టర్ ఉప్పిరెట్ల రాజేష్, డాక్టర్ సుస్మిత

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 22)**

మండల కేంద్రమైన ఉలవపాడు సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో, ఉలవపాడు పాస్టర్స్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో శనివారం రోజున ఉలవపాడు మండలంలోని ఆత్మకూరు గవర్నమెంట్ స్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు డాక్టర్ రాజేష్ ఉప్పిరెట్ల (జనరల్, డయాబెటిక్, ఎమర్జెన్సీ వైద్య నిపుణులు), డాక్టర్ సుస్మిత జోరపల్లి (కాన్పులు, గర్భకోశ వ్యాధి నిపుణులు) పాల్గొని 100 మందికి పైగా రోగుల సమస్యలకు తగిన సలహాలు సూచనలు అందచేసారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు, ప్రెగ్నెన్సి డాప్లర్ స్కాన్స్ ఉచితంగా నిర్వహించి వారికి తగిన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. మా సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు ఆత్మకూరు గ్రామ ప్రజలకు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ విధంగానే ప్రతి నెలలో రెండు సార్లు మన ఉలవపాడు మండల మారుమూల గ్రామాల నందు మా సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని డాక్టర్ ఉప్పిరెట్ల రాజేష్ తెలియజేశారు. ఉచిత సేవలు అందించిన డాక్టర్ రాజేష్ దంపతులను ఉలవపాడు మండల పాస్టర్స్ అసోసియేషన్ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి రత్నకుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎన్ కమలాకర్, కన్వీనర్స్ ఎ కాలేబ్, జె జోసెఫ్ కుమార్, మండలంలోని చర్చి పాస్టర్స్ పాల్గొన్నారు.







## నేడు మద్రిపూడి జెడ్పీ హైస్కూల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

### అమృత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భరత్

**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఫిబ్రవరి 22)**

మండల కేంద్రమైన మద్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పొదిలి అమృత కంటి ఆస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య కంటి శిబిరం నిర్వహించనున్నట్లు అమృత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వరికుటి భరత్ తెలిపారు, ఈ శిబిరంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి శుక్లాలు ఉన్నవారికి అతి తక్కువ ఖర్చుతో నిపుణులైన వైద్య బృందముతో, కంటిలో అద్దమును, అమర్చి ఆపరేషన్ 50% రాయితీతో చేయబడుతుందని డాక్టర్ భరత్ వివరించారు. పేద ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవ ( ఆరోగ్యశ్రీ) ఉచిత ఆపరేషన్ కూడా చేయబడుతుందన్నారు. సత్వారం, మసకలు ఉన్నవాళ్లకి పరీక్షించి వివిధ రకాల బ్రాండెడ్ కళ్ళజోళ్ళు 50% రాయితీతో అందజేస్తామన్నారు, అవకాశాన్ని మరిప్పుడు గ్రామపంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భరత్ తెలియజేశారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి రెడ్డి సంక్షేమ సంఘం నివాళి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 22)**



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు రెడ్డి సంక్షేమ సంఘం. ఈ కార్యక్రమంలో నాయకులు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక చెన్నారెడ్డి వనజాక్షి, రెడ్డి సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, ఎన్ జి వో అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి నాగేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు కావాలి

### ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, ఫిబ్రవరి 22)**

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలో నియోజకవర్గస్థాయి గృహ నిర్మాణ శాఖ పై స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ రివ్యూ మీటింగ్‌లో నెలవల విజయశ్రీ మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రూరల్‌లో 3 సెంట్లు, అర్బన్ లో 2 సెంట్ల ఇంటి స్థలం మంజూరు అవుతుందని, గత ప్రభుత్వంలో ఒక గృహానికి 1,50,000 ఇస్తే మన ఉమ్మడి ప్రభుత్వంలో ఒక గృహానికి 2,50,000 వేలు మంజూరు అవుతుందని తెలిపారు. గృహాలు మంజూరైన ప్రతి ఒక్కరికి రెవెన్యూ సిబ్బంది పొజిషన్ సర్టిఫికెట్లు త్వరగా మంజూరు చేపించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో అర్హులు అయి ఉండి, ఇంకా మిగిలి ఉన్న లబ్ధిదారుల డేటాను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల టీడీపీ మండల అధ్యక్షులు, తహసీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వివిఎన్‌జి స్కూల్ మెగా సైన్స్ ఫెయిర్


**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 22)**



ఒంగోలు పట్టణం సంతపేటలోని వివిఎన్‌జి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో శనివారం మెగా సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులు రకరకాల సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్సను చూసి విద్యార్థులకు అభినందించారు. చదువుతో పాటు పిల్లలు తమ తమ నైపుణ్యత పెంపొందించుకునేందుకు ఈ సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. 60 మంది విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు.తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్‌లను వాటి ఉపయోగాలు గురించి విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో వి ఎన్ జి స్కూల్ కరస్పాండెంట్ మాధవరావు, సైన్స్ టీచర్ బొడ్డు జెసిత, స్కూల్ టీచర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే ప్రపంచ మ్యాజిక్ దినోత్సవం

## మాయా లేదు మర్మం లేదు అంతా ఇంద్రజాలమే మూఢనమ్మకాల నుండి మ్యాజిక్ ద్వారా ప్రజల్ని చైతన్య పరుస్తున్న యమ్‌యస్ రెడ్డి






(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, ఫిబ్రవరి 22)

ఫిబ్రవరి 23 పిసి సర్కార్ సీనియర్ జన్మదిన సందర్భంగా ఆ రోజును మెజీషియన్లు అందరు కలిసి ప్రపంచ మ్యాజిక్ దినోత్సవంగా ప్రకటించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ముసురుకున్న మూఢ నమ్మకాలను భరతం పట్టే విధంగా మారుమూల గ్రామాల్లో సైతం మెజీషియన్స్ ప్రదర్శనలు ఇవ్వడం ఆధునిక విజ్ఞాన ప్రపంచ ప్రారంభానికి శుభ సూచకమని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేవలం పట్టణాలకు మహానగరాలకు పరిమితమైన ఇంద్రజాల ప్రదర్శనలు ప్రస్తుతం గ్రామాల్లో సైతం ప్రదర్శనలివ్వడంతో సత్ఫలితాలను ఇస్తుంది. ఏవో నాలుగు మాటలు ఉచ్చరించి చేతిలో విభూధిని తెప్పించి దైవ సంభూతులుగా తమకు తామే ప్రకటించుకుని అమాయక ప్రజలను మోసు చేస్తున్న దొంగస్వాములకు ఇంద్రజాలికుల ప్రదర్శనలు విరుగుడు మంత్రాలువుతున్నాయి. దొంగ స్వాములు ప్రదర్శించే మంత్రాలన్నీ కేవలం జిమ్మిక్కులు, మాత్రమేనని విప్పి చెప్పే వీరి మాటలను -తిరుపతి జిల్లా చెందిన మెజిషియన్ ఎంఎస్. రెడ్డి తమ మ్యాజిక్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అర్థమయ్యేటట్లు చేస్తున్నారు. మాయలు మంత్రాలు లేవని కేవలం ట్రిక్కులు మాత్రమేనని ఆయన చెబుతున్నారు. అరచేతిలో అద్భుతాలు చూపించి అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నారు. మూఢనమ్మకాలను పారద్రోలి ఉత్తమ మెజిషియన్ గా పేరు సంపాదించుకున్నారు. ఇంద్రజాల మాయలోడని పిలువబడే సూళ్లూరుపేటకు చెందిన ఎమ్మెస్ రెడ్డి ఇంద్రజాల తపనతోనే పయనిస్తున్నాడు. గాలి నుంచి విభూధి సృష్టించడం, మంటలు నుండి పావురాళ్లు తీయడం, ఖాళీ బాక్సులో అమ్మాయిని మాయం చేయడం, ఏ ఆధారం లేకుండా గాల్లో మనిషిని పడుకోబెట్టడం, కొబ్బరికాయ నుంచి నీరుకు బదులు నెయ్యి తెప్పించడం, మాడు అడుగుల బారు కత్తిని కడుపులో గుచ్చుకోవడం, కాళీ చేతి గుడ్డల నుండి పావురాని సృష్టించడం, తల మీద మంట పెట్టి టీ కాయడం ఖాళీ పేపర్నుంచి కూల్డింగ్ బాటల్' బయటకు తీయడం వంటి చిత్రవిచిత్రాలతోపాటు ప్రజల్లో నెలకొని ఉన్నటువంటి మూఢ నమ్మకాలను తన మ్యాజిక్ ద్వారా చైతన్యవంతులు చేస్తున్నారు. సూళ్లూరుపేటలోనే కాకుండా రాష్ట్రంలో 1500కు పైగా ప్రదర్శనలు ఇచ్చి అప్పటి ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, కొటిజేటి రోశయ్య, నారాచంద్రబాబు నాయుడు, ప్రముఖులు కవి రచయిత డాక్టర్ సి. నారాయణరెడ్డి, డాక్టర్ సమరం. వద్దే. శోభనాదీశ్వరరావు, సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత సినీ నటులు అక్కినేని నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, ప్రముఖ సంగీత విద్వాంసులు మంగళం పల్లి బాలమురళీకృష్ణలతో పాటు పలు ఇతర దేశస్తులు ప్రశంసలు అందుకొని ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే జాతీయ పురస్కారమును రెండు సార్లు అందుకున్న ఏకైక మెజీషియన్ ఎమ్మెస్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ లోనే కాకుండా అటు తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రంలో కూడా అనేక సన్మాన సత్కారాలు పొంది ఉన్నారు.. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తిలో జన్మించి, 30 సంవత్సరాలుగా సూళ్లూరుపేట లో నివాసం ఉంటున్నాడు. ఎం.ఎస్. రెడ్డి 25 సంవత్సరాలుగా మ్యాజిక్ ప్రదర్శనలు ఇస్తున్నాడు. బి.వి. పట్టాభిరామన్ ఏకలవ్య శిష్యుడిగా మ్యాజిక్ ట్రిక్కులు నేర్చుకున్నప్పటికీ ఇందులో మరింత పరిణితి చెందడానికి ఇక్కడ షార్లో మరో మెజిషియన్ సిఎం వేలు, రమణయ్య, వద్ద కొంతకాలం శిష్యరికం చేసి ఎన్నో మేళుకువలు నేర్చుకున్నాడు. తెలంగాణ మెజిషియన్లు చొక్కాపి వెంకటరమణ ,రఘుబాబు, ప్రదీప్ రంగ్ రేజ్, మెజిషియన్ ఆలీ, మరి రమేష్, మెజిషియన్ క్రాంతి కర్, మెజిషియన్ బోస్, బి ఎన్ ఎస్ కుమార్, మెజిషియన్ల మ్యాజిక్ మెలుకువలతో ఎంతో మ్యాజిక్ విద్యను నేర్చుకున్నాను అన్నారు. తనకు ప్రముఖ ఇంద్రజాలకులు డాక్టర్ వి పట్టాభి రామ్, పిసిసర్కార్ జూనియర్, జాదూగర్ ఆనంద్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, అక్కినేని నాగేశ్వరరావు, మెగాస్టార్ చిరంజీవి, సినీ నటులు భానుచందర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రముఖ రచయిత సి. నారాయణరెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు రమణాచారి చేతుల మీదుగా అవార్డులు, రివార్డులు, సన్మానాలు, సత్కారాలు పొంది ఉన్నారు. ఢిల్లీ తెలుగు అకాడమీ వారిచే నేషనల్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఉగాది పురస్కారం, మద్రాస్ తెలుగు అకాడమీ చే సమైక్య భారతి గౌరవ సత్కార్ ఉగాది పురస్కారం, హైదరాబాద్ వారుచే వెన్నెల పురస్కారం, విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బెస్ట్ మెజిషియన్ అవార్డు, రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ వారిచే క్రియేటివ్ మెజిషియన్అవార్డు, మ్యాజిక్‌తో పాటు రోటరీ క్లబ్బ సభ్యునిగా ఎంతోమంది నిరుపేదలకు సహాయ , సహకారాలు అందించిన ఘనత మన ఎమ్మెస్ రెడ్డిది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పక్షుల పండగలో అక్కడికి విచ్చేసి సినీ తారలు, సాంస్కృతిక కార్యక్రమాలను ముందుండి నడిపించే విషయంలో ప్రముఖ పాత్ర వహించేవాడు. మెగాస్టార్ చిరంజీవి చేతులు మీదగా రక్తరాన అవగాహన పుస్తకాన్ని ప్రారంభించారు. రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తన మ్యాజిక్ ద్వారా ప్రదర్శించే వారన్నారు.


## లబ్ధిదారుల డేటాను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

### ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, ఫిబ్రవరి 22)

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం దొరవారిసత్రం మండలంలో నియోజకవర్గస్థాయి గృహ నిర్మాణ శాఖపై స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ రివ్యూ మీటింగ్‌లో నెలవల విజయశ్రీ మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రూరల్‌లో 3 సెంట్లు, అర్బన్ లో 2 సెంట్ల ఇంటి స్థలం మంజూరు అవుతుందని, గత ప్రభుత్వంలో ఒక గృహానికి 1,50,000 ఇస్తే మన ఉమ్మడి ప్రభుత్వంలో ఒక గృహానికి 2,50,000 వేలు మంజూరు అవుతుందని తెలిపారు. గృహాలు మంజూరైన ప్రతి ఒక్కరికి రెవెన్యూ సిబ్బంది పొజిషన్ సర్టిఫికెట్లు త్వరగా మంజూరు చేపించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో అర్హులు అయి ఉండి ఇంకా మిగిలి ఉన్న లబ్ధిదారుల డేటాను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల టీడీపీ మండల అధ్యక్షులు, తహసీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డిని కలిసిన వైసీపీ పార్టీ నాయకులు




(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఫిబ్రవరి 22)

వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా కెవి రమణారెడ్డిని మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డిలు మర్యాదపూర్వక కలిసి పూలమాలవేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు ఉంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కేవీ రమణారెడ్డిని సన్మానించిన వారిలో కంభం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## రాయితీ పథకాలు పొందాలంటే 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 22)

మండలంలోని వ్యవసాయ శాఖ అధికారిణి గొబ్బూరు, దేవరాజుగట్టులో రైతు విశిష్ట సంఖ్య గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రైతులు, మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాలకొండం జరిగింది అలాగే ఈ ర్యాలీ లో రైతు సోదరులనుద్దేశించి మండల వ్యవసాయ అధికారిణి కే బుజ్జిబాయి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవాలన్నారు. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అని అన్నారు.

## నెలబల్లిలో ఎంపీ ఎఫ్‌సి గోదాములుకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం




(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, ఫిబ్రవరి 22)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం నెలబల్లి పంచాయితీలో పల్లె పండుగలో భాగంగాను (ఎంపీఎఫ్‌సి) రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బహుళ ప్రయోజన వ్యవసాయ గోదాములకు అప్రోచ్ రోడ్లు నిర్మాణంలో భాగంగా నెలబల్లిలోని ఎంపీఎఫ్సి గోదాముకు అప్రోచ్ రోడ్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.35.40 లక్షలు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. టీడీపీ స్థానిక నాయకులు గోను జకరయ్య, తిరునామల్లి ముత్యాలు బాబు నేతృత్వంలో సిసి రోడ్ల నిర్మాణం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా రోడ్ల నిర్మాణం పనులను తనిఖీ చేశారు. రోడ్లు వేగంగా, నాణ్యతగా వేయాలని టిడిపి స్థానిక నాయకులు, సచివాలయ ఇంజినీర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్, అధికారులు సూచించారు.

## చెత్త సేకరణ పై ప్రత్యేక డ్రైవ్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 22)

యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల గంగుపల్లి కొలుకుల గ్రామాలలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం చెత్త ఏరివేతపై ప్రత్యేక కార్యక్రమం ఈవోపిఆర్‌డిఈ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ డ్రైవ్ ప్రతి శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. గ్రామాల ప్రజలందరూ కూడా చెత్త నుండి రోడ్ల పక్కన కాలువలో వేయకుండా ఇంటి వద్దనే తడి, పొడి చెత్తగా వేరు చేసుకుని పంచాయతీ నుండి వచ్చే క్లాప్ మిత్రులకు ఇవ్వాలని తెలపడం జరిగిందని, దీని ద్వారా మన వీధి శుభ్రంగా ఉంటుందని, మన గ్రామాలు కూడా శుభ్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన ప్రకారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర మండలంలోని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చుకోవాలని మండలం లోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గుర్రపుశాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేఖర్ రెడ్డి ,వెల్ఫేర్ అసిస్టెంట్ పాలంక వీరయ్య, గుర్రపుశాల క్రాపు మిత్రులు మామిళ్ళ లలితమ్మ ,ముండ్ల దేవ సహాయం మామిల్ల యేసయ్య, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఫేర్‌వేల్ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 22)

కొండపి మండలంలోని కే ఉప్పలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫేర్వెల్ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి సూసన్న కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులు సరస్వతీ పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈఓ 2 రామారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బ్రహ్మయ్య, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ రాఘవేంద్ర శర్మ, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెనిద్రల ద్వారా గ్రామాల్లోని సమస్యల పరిష్కారం

### ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రకాశం జిల్లా పోలీసులు
### ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాలతో గ్రామాల్లో పోలీసుల పల్లెనిద్రలు
### గ్రామాల్లోని తాజా పరిస్థితులు తెలుసుకుని సమస్యలను పరిష్కరించేలా చర్యలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 22)

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు జిల్లాలోని గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. గ్రామాలలో స్థానికంగా ఉన్న ప్రజల యొక్క సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. స్థానికంగా ఉన్న సమస్యలను దృష్టికి తీసుకొని వస్తే వాటిని చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారి గురించి సమాచారం తెలపాలని సూచించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ శాఖకు అందించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఇటీవల జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ లేని కారణంగా మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ ధరిస్తే తల మెద భాగాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.








# వచ్చేనెలలో కొత్త రేషన్‌కార్డులు
# ఆధునిక టెక్నాలజీతో క్యూ ఆర్ కోడ్ కార్డులు అందిస్తాం

**మహిళలందరూ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి**
**జిల్లాలో 4లక్షల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు**
**మే నెల నుంచి మధ్యాహ్న భోజనానికి, సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం**
**రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**
**సంగంలో రైసుమిల్లు, జెండాదిబ్బలో స్టాక్‌పాయింట్‌ను తనిఖీ చేసిన మంత్రి**





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 22)
రాష్ట్రవ్యాప్తంగా వచ్చేనెల నుంచి కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం సమీపంలోని రైసుమిల్లును, జెండాదిబ్బ వద్దనున్న బహుళ ప్రయోజన సౌకర్యార్థం గోదాము (స్టాక్ పాయింట్)ను మంత్రి తనిఖీ చేశారు. రైసుమిల్లును తనిఖీ చేసి ధాన్యం సేకరణకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెండా దిబ్బ వద్ద స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసి స్టాకు వివరాలు, సరఫరా మొదల్కైన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మహిళలనుద్దేశించి మాట్లాడారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమన్నారు. మహిళలందరూ కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వచ్చేనెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక టెక్నాలజీతో క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రేషన్‌కార్డులను అందిస్తామని చెప్పారు. రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దీపం-2 పథకం హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చారని, ఇందులో భాగంగా ఈ జిల్లాలో 4లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 93.42లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, ఈ ఏడాది 1.50 కోట్లు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా వున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారం మహిళలందరూ తెలుసుకోవాలని, భాగస్వామ్యం కావాలని సూచించారు. మే నెల నుంచి అన్ని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని మంచి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని చెప్పారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారు అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ప్రజలందరూ కూడా మంచి పరిపాలన అందిస్తున్న ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డి





ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ స్టాక్ పాయింట్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారని, ఇలాంటి చిత్తశుద్ధి గల మంత్రి సివిల్ సప్లయిస్ మంత్రిగా వుండడం మనందరి అదృష్టంగా ఎంపీ చెప్పారు. జిల్లాలోని స్టాక్ పాయింట్ల అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తమై ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రజలకు తుకాల్లో తేడాలు లేకుండా నాణ్యమైన వస్తువులను అందించాలని సూచించారు. అన్ని వస్తువులు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిసివో గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహనం పై త్రిశూలేశ్వర అలంకారం







(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 22)
పొదిలి శ్రీపార్వతీదేవి సమేత నిర్మమహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారు అశ్వవాహనంపై త్రిశూలేశ్వర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు, మహిళల భజనలు, సహస్రనామార్చనలు, పుష్పార్చన కార్యక్రమాలు చేశారు. దేవాలయ సేవకులు ఒగ్గు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఉభయదాతలు శింగంశెట్టి శేషయ్య కుటుంబసభ్యులు, బొగ్గవరపు వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యులను మేళతాళాలతో దేవాలయానికి ఆహ్వానించారు. ఉభయదాతలు, బందువులతో ఆగమ నిర్వహకులు దర్శి వెంకటరామ్మూర్తి, సుధాకర్, మంత్రపుష్పార్చన, పూజలు జరిపించారు. అనంతరం స్వామివారిని భక్తుల దర్శనం కోసం గ్రామంలో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం స్వామివారు శేషవాహనంపై అర్ధనారిశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమాల్లో ఈఓ నర్రా నారాయణరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 22)
ప్రధానమంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన కింద పొదుపు గ్రూపుల్లోని ఎస్సీ సభ్యులకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ఒక్కో యూనిట్ విలువ రూ.2 లక్షలు, 10 శాతం లబ్ధిదారుల వాటా, రూ.50 వేలు సబ్సిడీ..ఏ యూనిట్ అయినా పెట్టుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి మండలంలో మూడు గ్రూపులకు రుణాల మంజూరు కాగా, ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ, బీసీ కార్పొరేషన్లతో పాటు ఐటీడీఏలను అలంకారప్రాయంగా మిగిల్చారని ఆరోపించారు. ప్రభుత్వ శాఖలతో పాటు పథకాలను మూలనపెట్టి జగన్ రెడ్డి ఈ రోజు ఫలితం అనుభవిస్తున్నాడని దుయ్యబట్టారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని కార్పొరేషన్ల పరిధిలో సబ్బిడీ లోన్ల పంపిణీ తిరిగి ప్రారంభమైందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలన్నీ తిరిగి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయన్నారు. ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచించారు.






## బందోబస్తు ఏర్పాటు పరిశీలించిన ఎస్ఐ అనుక్





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 22)
మండలంలోని చెన్నిపాడు గ్రామంలో సంగమేశ్వర దేవస్థానం దగ్గర బందోబస్తు ఏర్పాటు శనివారం ఎస్ అనుక్ పరిశీలించారు. ఎస్ఐ అనుక్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ శివరాత్రికి భక్తులు రద్దీగా ఉంటుంది. కావున దానికి సంబంధించిన బందోబస్తు , వాహనాలు నిలుపుదల స్థలము, వాహనాలు రాకపోకలు ఇబ్బంది లేకుండా ముందస్తుగా తగిన చర్యలు ఏర్పాటు చేయడానికి పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో బైరాగి చౌదరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీలోకి చెముడుగుంట సర్పంచ్, వార్డు సభ్యులు, వైసీపీ కీలక నేతలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 22)
దశరథ నాగేంద్ర ప్రసాద్ నాయకత్వంలో కుంచె రమేష్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు సర్పంచ్ పాముల రమణమ్మ, వార్డు సభ్యులు కుంచె శేషయ్య, భయ్యా శోభ, గెర్రె వెంకటయ్య, కత్తి బలరామయ్య, విజయ్, మేనపాటి ఉమ, యర్రబల్లి సునీల్, మొలకల సునీతమ్మ. వారితో పాటు కుంచె శివశంకరయ్య, కుంచె సురేష్ తదితర 20 కుటుంబాల వారికి ఆత్మీయ ఆహ్వానం పలికారు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ఇటీవల ఎన్నికల్లో చెముడుగుంట ప్రజలు నాకు మెజార్టీ ఇచ్చి అండగా నిలిచారు. కుంచె రమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావడం ఆనందంగా ఉందన్నారు. మా పాతమిత్రుడైన రమేష్ వైసీపీని వీడి ప్రజాప్రతినిధులు, అనుచరులతో కలిసి తిరిగి సొంత గూటికి చేరుకోవడం సంతోషకరమని, చెముడుగుంట పంచాయతీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కుంకాల శ్రీనివాసులు, దొడ్ల అశోక్, మధురెడ్డి, బయ్యా శివకుమార్, ఉక్కాల వినోద్, సుధాకర్, నారాయణ, ఫయాజ్, కుమార్, గుర్రం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు వలస పోకుండా జీవనోపాధిని కల్పించాలి
### ఎంపిడిఓ శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 22)
కర్లపాలెం మండలం పెద్ద గొల్ల పాలెం పరిధిలోని యారంవారిపాలెం హబిడేషన్ పరిధిలో ఉన్నటువంటి రెండు చోట్ల జరుగుతున్న కరువు పనులు పరిశీలించారు. కర్లపాలెం ఎంపీడీవో శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం పొలం పనులు లేకపోవడం వలన ఎంతోమంది కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు నెలకొంటున్నాయని ఇలాంటి వారికి జీవనోపాధిని కల్పించాలని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు ఎన్ఆర్‌జిఎస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అలాంటి వారికి పని కల్పించే బాధ్యత మీపై ఉందని తెలియజేశారు. కరువు పనులు కల్పించి వారు వలస పోకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.

## సివిల్ సప్లై హమాలీలకు పెరిగిన కూలీల జీవోను వెంటనే ఇవ్వాలి
### సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ వర్కర్స్ డిమాండ్






(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 22)
కంభంలో సివిల్ సప్లై హమాలీలకు పెరిగిన కూలిరెట్ల జీవోను వెంటనే ఇవ్వాలని ఏపీ సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కంభం మండలంలోని స్థానిక సివిల్ సప్లై గోడౌన్ వద్ద పెంచిన కూలిరేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్కే అన్వర్ యూనియన్ అధ్యక్షులు వి. చిన్న రంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పౌర సరఫరాల గూడెంలో లోడింగ్ అన్లోడింగ్ పనిచేస్తున్న హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయల నుండి 28 రూపాయలకు కూలీలు పెంచటం జరిగింది పెంచినట్లు ప్రభు త్వం జీవో ఇవ్వకపోవడంతో పెంచిన కూలి రేట్లు అమలు కావడం లేదని అన్నారు పెరిగిన రేట్లు 14 నెలలుగా రావడం లేదని అన్నారు పెరిగిన కూలి రేట్లు మరియు ఎరియర్స్ జీవోను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెరిగిన కూలీలు ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని లేకపోతే పోరాటాన్ని ఉదృతం చేస్తామని సమ్మెకు కూడా సిద్ధంగా ఉన్నామని వెనకాడడం జరగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చిన్న రంగస్వామి వెంకట రంగయ్య, వెంకటరమణ, వి రామయ్య, టి గురవయ్య, మిగతా కార్మికులందరూ పాల్గొని ధర్నాను జయప్రదం చేసారు.

### ఏపీలో ఆదర్శ పాఠశాలల ప్రవేశాలకు దరఖాస్తులు
### 25 నుంచి దరఖాస్తు స్వీకరణ ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 22)
ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 164 ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతిలో చేరేందుకు ప్రవేశాలకు ఈనెల 25నుంచి మార్చి 31వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు తెలిపారు. ఓసీ, బీసీలు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75 దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20వ తేదీన నిర్వహించనున్నారు.

## మిరియం వారి వివాహ వేడుకల్లో దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 22)
మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతి పరిధిలోని పోతవరం గ్రామ వాస్తవ్యులు మిరియం సుబ్బరాయుడు వైదేహి దంపతుల కుమారుడు చిరంజీవి వెంకటేష్, కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కమ్మవారిపల్లె గ్రామ వాస్తవ్యులు చెరుకూరి చెన్నకేశవులు లక్ష్మీదేవి దంపతుల కుమార్తె చరితల వివాహ వేడుకలు శనివారం రాత్రి గుంటూరు పట్టణంలోని కొమ్మినేని గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు అండ్ బ్రదర్స్, మిరియం, గురువయ్య, నాగినేని రమేష్ బాబు, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, మిరియం వారి కుటుంబ సభ్యులు, చావ వారి కుటుంబ సభ్యులు, చెరుకూరి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# రైతాంగ సంక్షేమమే లక్ష్యం

**మార్కెట్‌ను బట్టి రైతులకు గిట్టుబాటు ధర**
**24 గంటల్లోపే ధాన్యం నగదు చెల్లింపులు**
**గత ప్రభుత్వ బకాయిలు రూ.361 కోట్లను మిల్లర్లకు చెల్లించాం**
**మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించకపోతే ఊరుకోం..కేసులు నమోదు చేస్తాం**
**నూటికి నూరుశాతం రైతుల పక్షాల నిలబడతాం**
**నెల్లూరు జిల్లాలో గత ప్రభుత్వం చెల్లించాల్సిన రవాణా, హమాలీ చార్జీలను రెండు రోజుల్లో చెల్లిస్తాం**
**రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**
**మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డితో కలిసి సంగంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు**
**తాము పూర్తిచేసిన ప్రాజెక్టులకు పేర్లు పెట్టుకుని ప్రారంభించుకున్నారు**
**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**రైతుల ప్రయోజనాలే ఎన్‌డిఎ ప్రభుత్వ లక్ష్యం - ఎంపీ వేమిరెడ్డి**









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 22)

రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా పనిచేస్తోందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం ఉదయం సంగం మండలంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంగం మండల కేంద్రంలో 20.50 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదాములు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు. ప్రతి విషయంలోనూ రైతులకు మంచి చేసేందుకు నిజాయితీగా పనిచేస్తున్నట్లు చెప్పారు. రైతులకి మార్కెట్‌ని బట్టి మద్దతు ధర అందించేలా కృషి చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేసి 5.87 లక్షల మంది రైతులకు 24 గంటల్లో 7480 కోట్ల రూపాయలు జమచేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో నెల్లూరు జిల్లాలో 32కోట్ల రూపాయల రైతుల సొమ్మని స్కామ్ చేసి దోచేశారన్నారు. గత ప్రభుత్వ పాలకులు వ్యవస్థలను దుర్వినియోగం చేసి రైతులను మోసం చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.361 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి మిల్లర్లకు రూ. 10 కోట్లు చెల్లించామన్నారు. అలాగే రైతులకు సంబంధించి గత ప్రభుత్వం ధాన్యం సేకరించి డబ్బులు చెల్లించకుండా, 1674 కోట్లు బకాయి పెట్టిందని, తమ ప్రభుత్వం ఆ బకాయిలను రైతులకు చెల్లించిందని చెప్పారు.

నెల్లూరు జిల్లాకు సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన రవాణా, హమాలి చార్జీలు రూ. 1.40 కోట్లు రెండు రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి గత ఏడాది కంటే ఈ ఏడాది నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కొనుగోలు చేసి 24 గంటల్లోపే డబ్బులు చెల్లించామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతాంగానికి అన్నివిధాలా అండగా నిలుస్తామన్నారు. రైసుమిల్లుల యజమానులు బాధ్యతగా పనిచేయాలని, రైతుల్ని ఇబ్బంది పెడితే సహించమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనపథకానికి వచ్చే విద్యాసంవత్సరం నుంచి సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నట్లు చెప్పారు. రైతులు భయాందోళనకు గురయ్యేలా కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వీటిని నమ్మవద్దన్నారు. నూటికి నూరుశాతం రైతుల పక్షాల పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి చెప్పారు. నెల్లూరు జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మార్చి నెల ఒకటో తేదీ నుంచి జిల్లాలో సుమారు 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తుండగా, 25 లక్షల ధాన్యాన్ని పిడిఎస్ బియ్యానికి వినియోగిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మూడు వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారందరికీ కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున 1871 మందికి ఆర్థిక సహాయం అందించారని చెప్పారు. తేమశాతం 17 కంటే ఎక్కువగా ఉంటే ఒక కేజీ నుంచి ఐదు కేజీల వరకు మాత్రమే ధాన్యం తీసుకోవాలని, అంతకు మించితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని రైస్ మిల్లర్లను హెచ్చరించారు.

**జిల్లాలో 30లక్షల గోతాలు అందిస్తాం**
**రైతుల ముఖాముఖీలో మంత్రి నాదెండ్ల**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బందులు లేకుండా 30 లక్షల గోతాలను అందిస్తామవి రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సంగంలో రైతులతో ముఖాముఖిగా మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం చెప్పినవిధంగా జరగడం లేదన్నారు. మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని, తేమశాతం పేరుతో ఎక్కువ కిలోల తరుగు తీసుకుంటున్నారని చెప్పారు. గోతాలు అందుబాటులో వుండడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తేమ శాతం నిర్ధారించి, ఆ శాతానికే మిల్లర్లు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో స్లిప్పు ఇచ్చిన తరువాత మిల్లర్లను బతిమిలాడే పరిస్థితి లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ ఖర్చులు కూడా బాగా పెరిగిపోయాయని, గిట్టుబాటు ధర పెంచాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులకు అండగా నిలవాలన్నారు. రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి నాదెండ్ల పలు సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు చేపడ్తామన్నారు. తేమ శాతాన్ని నిర్ధారించేందుకు ఒకే కంపెనీ మిషన్లు అందుబాటులో తీసుకొస్తామన్నారు. ప్రతి మండలానికి కూడా ఒక డ్రయర్ అందించేందుకు, ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వ భూముల్లో సిమెంట్ కల్లాలు ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. 50% సబ్సిడీతో టార్పాలిన్ పట్టలను రైతులు అందిస్తామని చెప్పారు. కౌలు రైతులకు మేలు జరిగేలా కౌలు రైతు చట్టంలో మార్పులు చేస్తూ రైతు భరోసా వచ్చేలా నూతన చట్టాన్ని తీసుకొస్తామని మంత్రి చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004వ సంవత్సరంలో తాను శాసనసభ్యుడిగా వున్నప్పటి నుంచే ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డితో మంచి అనుబంధం వుందని, తనను సొంత కుటుంబసభ్యుడిగా చూసుకుంటూ రాజకీయంగా తనను ఆనం కుటుంబం ముందుండి నడిపించిందని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా ఆత్మకూరు అభివృద్ధికి ఆనం రామనారాయణరెడ్డి పట్టుదలతో, నిజాయితీతో పనిచేస్తున్నారని, వందల కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్నారని చెప్పారు. కుటుంబ నేపథ్యం వున్నప్పటికీ అంకితభావంతో పనిచేయడంతోనే ఇవన్నీ సాధ్యమని నాదెండ్ల అన్నారు.

**తాము పూర్తిచేసిన ప్రాజెక్టులకు పేర్లు పెట్టుకుని ప్రారంభించుకున్నారు**
**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరుతో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మంచి అనుబంధం వుందన్నారు. 1983లో నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కర్‌రావు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఈ ప్రాంతంలో ఆనాటి ఎమ్మెల్యే ఆనం వెంకటరెడ్డి హయాంలో ఆత్మకూరులో తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారని, ఇప్పుడు తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా వుండడం, మంత్రిగా నాదెండ్ల మనోహర్ తన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా వుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల పడిన బాధలు వర్ణణాతీతంగా మంత్రి చెప్పారు. ధాన్యం అమ్ముకోవాలంటే రైసుమిల్లుల వద్ద నాలుగైదు రోజులపాటు తిండితిప్పలు లేకుండా రైతులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. ఆ ప్రభుత్వంలో పడిన కష్టాలు పడకుండా రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తమ ప్రభుత్వం 90శాతం పూర్తి చేసిన సంగం, నెల్లూరు ఇరిగేషన్ ప్రాజెక్టులకు గత ప్రభుత్వం తమ పేర్లు పెట్టుకుని ప్రారంభోత్సవాలు చేసుకుందన్నారు. అయినా పూర్తిస్థాయిలో పనులుచేయలేదన్నారు. సంగం రోడ్డు కం బ్యారేజ్‌ని నిర్మించేందుకు తాను ఆర్థికమంత్రిగా 130కోట్ల రూపాయలను మంజూరు చేస్తే కేవలం సంగం బ్యారేజ్‌ను మాత్రమే పూర్తి చేసి రోడ్డును నిర్మించలేదన్నారు. ఈ రోడ్డును పూర్తి చేసి జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి వుందన్నారు. సీఎంతో కూడా ఈ విషయమై చర్చించినట్లు చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు మేలు చేయాలనే చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నారని, అన్నదాతలకు అన్నివిధాల తమ ప్రభుత్వం హయాంలో మంచి జరుగుతుందన్న నమ్మకం, విశ్వాసం తమకు వుందన్నారు. ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మెట్టప్రాంతాన్ని డెల్టాగా మార్చి పుష్కలంగా పంటలు పండేలా సమృద్ధిగా నేడు సాగునీరు రైతులకు అందేలా చేశామన్నారు. సంగంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని గతంలో రాజకీయ కేంద్రంగా వినియోగించుకున్నారని, తాము రైతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. బ్యారేజ్ వద్ద బ్రిడ్జిని పూర్తి చేయాలని, ఆత్మకూరులో వున్న ఐటిఐ కళాశాలను సంగంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు.

**రైతుల ప్రయోజనాలే ఎన్‌డిఎ ప్రభుత్వ లక్ష్యం**
**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 3.50 లక్షల ఎకరాల్లో వరిపంట వేశారని, 11మిలియన్ టన్నుల ధాన్యం పండే అవకాశం వుందన్నారు. ఈ ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు జిల్లాలో వ్యవసాయ గోడౌన్‌లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 78 సహకార సంఘాలు ఉన్నాయని, వీటి పరిధిలో దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం విక్రయించుకునేందుకు జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రైతుకు మంచి గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం దృఢసంకల్పంతో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిసివో గుర్రప్ప, ఎన్‌డిసిసి బ్యాంకు సిఇవో శ్రీనివాసరావు, సంగం పిఎసిఎస్ చైర్మన్ కట్టా సుబ్రహ్మణ్యం, సిఇవో దస్తగిరి అహ్మద్, తహశీల్దార్ సోమ్లానాయక్, సర్పంచ్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు, రాయితీలకు 11 అంకెల విశిష్ట సంఖ్య తప్పనిసరి

**ఏఓ వెంకటేష్**



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఫిబ్రవరి 22)

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయించడం జరుగుతుందని, ఈ రైతు విశిష్ట సంఖ్యను మండలంలోని ప్రతి ఒక్క రైతు కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలియజేశారు. మర్రిపూడిలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలకు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు, రాయితీలకు తప్పనిసరిగా 11 అంకెల రైతు విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా పిఎం కిసాన్ 19వ విడత నిధులు ఫిబ్రవరి 24వ తేదీ విడుదల చేయడం జరుగుతుందని, 19వ విడత నిధులకు ఈ 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య నమోదు సడలింపు ఉందని, రాబోవు పీఎం కిసాన్ 20వ విడతకు ఖచ్చితంగా నిధులు జమ కావాలంటే రైతులు 11 అంకెల విశిష్ట సంఖ్య తప్పనిసరని తెలిపారు. ప్రతి ఒక్క రైతు నీకు దగ్గరలోని రైతు సేవా కేంద్రాల వద్దకు పొలంబుక్, ఆధార్ కార్డు, ఆధార్ లింక్ అయినా ఫోన్‌ను తీసుకొని వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులచే 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య కోసం నమోదు చేసుకోవాలని కోరారు.

# వాసవి విద్యానికేతన్‌లో కనుల పండువగా సైన్స్ ఎగ్జిబిషన్







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 22)

స్థానిక మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ నందు బి డైరెక్టర్, ప్రిన్సిపల్ కే రంగయ్య, ఏవో కే రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో సర్ సివి రామన్ సైన్స్ ఎక్స్ పో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 400 విద్యార్థులు 200 సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ అభ్భుతమైన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ నాగరాజు, ఈవో సామ్యత్, ఎంఈఓ రాందాస్ నాయక్, శార్వాణి, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ మునగాల చంద్రశేఖర్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ లీడర్ గోళ్ళ వరలక్ష్మి, అపుస్మా అధ్యక్షులు మల్లికార్జున్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసి ఇటువంటి కార్యక్రమానికి ఆహ్వానించి నందుకు ఇటువంటి సామర్థ్యాలను వెలికి తిసే సైన్స్ ఫేర్ ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందని కొనియాడారు. విద్యార్థులు చాలా చక్కగా వైజ్ఞానిక ఆవిష్కరణల దృష్ట్యా ముందుకు తీసుకు వెళ్తున్నందుకు ప్రిన్సిపల్ రంగయ్యని విచ్చేసిన హర్షం వ్యక్తం చేశారు. 1000 మంది తల్లిదండ్రులు పలు స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పరిశీలించిన చుండూరి రవిబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 22)

ఒంగోలు నగరంలో ఉన్న 9 డివిజన్‌లో ఎఫ్‌సీఐ గూడమ్స్ ఎదురుగా ఉన్న రోడ్‌లో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ వారు ఆక్రమణలను తొలగిస్తున్నారు. ఈ విషయం పై సంబంధిత బాధితులు ఒంగోలు అసంబ్లీ ఇంచార్జ్ చుండూరి రవి బాబుని కలిసి వివరాలు అందించి, ఆహ్వానించారు. దీంతో ఆ ప్రాంతంలో జరుగుతున్న తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి భరోసా కల్పిస్తూ వారికి అవసరమైన సమయం లో వారి వెంట వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారియొక్క గృహాలపై ఎటువంటి తొలగింపులు జరగకుండా చూడాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.